# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త

ఆదివారం 05, అక్టోబర్ 2025 | 16 పేజీలు




“పిఎం శ్రీ” అమలు ఫలితాలపై మూల్యాంకనముందా

కేంద్రం లక్షలు ఖర్చు చేస్తున్నది

ఆడిటింగ్ నిబద్ధతకు కొలమానమేమి

భవనాల వెల్ల కు నిధులుండవా

గ్రీన్ స్కూల్ ఖర్చు అత్యధికం

స్కీం విజయవంతంగా నడుస్తున్నదా



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల..
# తలరాత మారేనా?



అశ్వారావుపేట/ప్రభాతవార్త

దేశంలోని పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థినీ విద్యార్థుల ప్రగతి కోసం కేంద్ర ప్రభుత్వం “పిఎం శ్రీ” పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. “ప్రధాన్‌మంత్రి స్కూల్ రైజింగ్ ఇండియా” దీని పూర్తి అర్థం. నేటి కాలమానస్థితిగతులకనుగుణంగా బాలబాలికల విద్యాస్థాయిని, అదే సమయంలో వారి మానసిక పరిపక్వత, వ్యక్తిత్వ వికాసాభివృద్ధి వంటి అనేక అంశాల్లో సాంకేతిక పురోగతిని వారికందించే ఉదాత్త లక్ష్యం ఇందులో ఉంది. జాతీయవిద్యావిధానం 2020 ద్వారా దేశంలో ఎంపిక చేయబడిన 14500 పాఠశాలలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు సమకూరుస్తుంది. ఇందులో అనేక అంశాలున్నాయి. చాలినంత డబ్బు ఆయా స్కూళ్ళకు సమకూరుతుంది. వచ్చిన చిక్కల్లా ఏమంటే.,ఇవన్నీ నిజాయితీగా ఖర్చవుతున్నాయా, సర్కార్ ఆశించిన ప్రగతి ఫలాలు సాకారమవుతున్నాయా అనేదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న. ఎందుకంటే కోటానుకోట్ల నిధులను ప్రభుత్వం అందిస్తున్నప్పుడు, ఆమేరకు ఎంతో కొంత సత్ఫలితాలుండాలని ఆశించడం తప్పుకాదు కదా. ఈ వ్యాసాన్ని ఎందుకు ఎంచుకోవాల్సి వచ్చిందంటే.,నిధులను దారి మళ్ళిస్తూ, లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నారంటూ అనేక చోట్లనుంచి ఆరోపణలు మొదలయ్యాయి. ఐతే అందులో ఎంతవరకూ వాస్తవముందో ధైర్యంగా చెప్పాలంటే.,అందుకు చాలా లోతైన అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఏ పాఠశాలలైతే ఈ పథకం కింద

2వ పేజీలో...

పాత రిజర్వేషన్లపైనే ఆశావాహుల ఆశలు!!

హస్తంతో దోస్తీకి సిపిఐ ప్రతిపాదనలు!!

గులాబీ పార్టీతో జతకట్టేందుకు సిద్ధమైన సిపిఎం

తెదేపా లేకున్నా సామాజిక వర్గం అండ హస్తానికే

పొత్తుల ఎత్తుగడలతో రాజకీయ నాయకుల బిజీ..

హస్తం నాయకులకు స్థానిక గెలుపే లక్ష్యం ఫిక్స్




16 లో..

## గ్రామాల్లో ప్రారంభమైన..
# ఎన్నికల వేడి

మధిర, ప్రభాతవార్త

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేస్తూ ఎన్నికల తేదీలకు షెడ్యూల్ ప్రకటించే ప్రక్రియను పూర్తి

## మావోయిస్టులతో ..
# చర్చలు జరిపేదిలేదు

ఆయుధాలు వదిలి లొంగిపోవాలి

జనజీవంలో కలిసిన వారికి మెరుగైన పునరావాసం కల్పిస్తాం

జగదల్ పూర్ సభలో స్పష్టం చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



2వ పేజీలో...



## ఖమ్మంలో.. రౌడీయిజంతో..
# జర్నలిజం మిలాఖత్!

### రౌడీ షీటర్లకు నగరాన్ని సేఫ్ జోన్‌గా మార్చిన క్రిమినల్ జర్నలిస్ట్



బర్త్ డే పార్టీలు ఏర్పాటు చేసి భారీగా గ్యాంగ్ ల గ్యాథరింగ్

పేకాట, బెట్టింగ్, కాల్ మనీ, సెటిల్మెంట్లు, అక్రమ దందాలకు రౌడీషీటర్ల వినియోగం

రీల్స్ పేరుతో పోలీసులకు సవాళ్లు విసురుతున్న కంత్రి గాళ్లు

గ్యాంగ్ వార్ పై సీపీ సునీల్ దత్ సీరియస్

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులకు ఆదేశం

జిల్లాలో సంచలనం రేపిన ప్రభాతవార్త కథనం..

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త : ప్రశాంతంగా ఉండే ఖమ్మం నగరం.. ఇప్పుడు రౌడీ షీటర్లకు, క్రిమినల్స్ కు సేఫ్ జోన్ గా మారిపోయింది, ఇతర ప్రాంతాల్లో నేరాలు చేసి ఖమ్మంలో సేఫ్ గా షెల్టర్ తీసుకోవచ్చని భావిస్తున్నారు కొందరు క్రిమినల్స్, అందుకు తగ్గట్టుగా వారికి రాచ మర్యాదలు చేసేందుకు ఓ క్రిమినల్ జర్నలిస్ట్ గత కొంతకాలంగా సాగిస్తున్న తంతు ఇప్పుడు జిల్లాలో మీడియా, పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

రౌడీ షీటర్లకు బర్త్ డే పార్టీలు ఏర్పాటు చేసి భారీగా గ్యాంగుల గ్యాదరింగ్

జిల్లాలో గత కొంతకాలంగా సద్దుమణిగిన రౌడీయిజాన్ని మళ్లీ బర్త్ డే పేరుతో రౌడీ గ్యాంగుల గ్యాదరింగ్ కు పూనుకున్నారు కొందరు వ్యక్తులు. ఇటీవల ఖమ్మం నగర శివారు ప్రాంతాల్లో, ఫంక్షన్ హాల్ ల లో ఏర్పాటుచేసిన కొందరు రౌడీ షీటర్ల బర్తడే వేడుకలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇల్లందు, హైదరాబాద్,కొత్తగూడెం ఖమ్మం ప్రాంతాలకు చెందిన రౌడీషీటర్ల బర్త్ డే వేడుకలను ఓ క్రిమినల్ జర్నలిస్ట్ అన్ని

2 లో..

# ఖమ్మంలో... రౌడీయిజంతో జర్నలిజం మిలాఖత్.!

**(మొదటి పేజీ తరువాయి..)**

తానేఅయ్యి నడిపించడం అందుకు వారి నుండి ప్రతిఫలంగా తాను చెప్పిన పనులు చేయాలంటూ వారితో ఒప్పందం కుదుర్చుకోవడం ఇప్పుడు జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అన్ని ప్రాంతాల రౌడీషీటర్ల కు తానే కర్త క్రియ అని బయట చెప్పుకొని ఆ వీడియోలను కొందరు వ్యాపారస్తులకు, అక్రమ దందాలు నడిపే వారికి చూపిస్తూ అక్రమార్జన కు తెరలేపినట్లు క్రిమినల్ జర్నలిస్టుపై ఇప్పుడు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రౌడీ షీటర్ల బర్త్ డే వేడుకలకు కళాశాలల విద్యార్థులను, కొందరు వ్యాపారస్తులు, బడా బాబుల ను రప్పించి మందు విందులతో వారిని ఆకట్టుకోవడం, అనంతరం సెటిల్మెంట్ల పేరుతో అన్ని తానై నడిపిస్తున్నట్లు క్రిమినల్ జర్నలిస్టుపై తీవ్ర అభియోగాలు ఉన్నాయి.

### పేకాట బెట్టింగ్ అక్రమ దందాలకు కేరాఫ్ గా క్రిమినల్ జర్నలిస్ట్

జిల్లాలో గత కొంతకాలంగా పేకాట స్థావరాలకు, క్రికెట్ బెట్టింగ్ వ్యవహారాలకు, అక్రమ దందాలకు క్రిమినల్ జర్నలిస్ట్ కేరాఫ్ గా మారినట్లు తెలుస్తోంది. ఆంధ్ర ప్రాంతం నుంచి భారీగా పేకాటరాయుళ్లను, క్రికెట్ బెట్టింగ్ ముఠాలను ఇక్కడకు తీసుకువచ్చి సేఫ్ జోన్ షెల్టర్లు ఏర్పాటుచేసి రౌడీ షీటర్ల అండదండలతో భారీ దందా నడిపినట్లు ఇప్పటికే పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం తెలిసింది. గతంలోనూ, ఇటీవల అనేక ఆర్థిక లావాదేవీలు,



కాల్ మనీ వ్యవహారాల్లో రౌడీ షీటర్ లతోపాటు పోలీసులను వాడుకున్న వైనం కూడా తీవ్ర కలకలం రేపుతుంది. అక్రమ దందాలకు, అక్రమార్కులకు తను అభయహస్తం ఇస్తానని వారి నుంచి కమిషన్లు దండుకోవడం కూడా ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నిషేధిత గంజాయి, డ్రగ్స్ రవాణా, విక్రయాల్లో సైతం క్రిమినల్ జర్నలిస్ట్, కొందరు రౌడీషీటర్లు పాలుపంచుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతుంది.

### రీల్స్ పేరుతో పోలీసులకు సవాళ్లు విసురుతున్న కంత్రి గాళ్లు

సోషల్ మీడియా వేదికగా ఇంస్టాగ్రామ్ లో రీల్స్ చేస్తూ రౌడీయిజాన్ని హీరోయిజంగా ప్రదర్శిస్తూ.. పోలీసులకే సవాళ్లు విసురుతున్నారు కొందరు కంత్రి గాళ్లు. పోలీస్ స్టేషన్ల ఆవరణలు, జిల్లా జైల్, సబ్ జైల్ ల ఆవరణలో ఇటీవల రౌడీ షీటర్ గ్యాంగులు రీల్స్ చేస్తూ పోలీసులకు వార్నింగులు, సవాళ్లు విసురుతూ.. నెట్టింట వైరల్ అయ్యారు. బర్త్ డే పార్టీలలో తల్వార్లు, కత్తులు తిప్పుతూ.. తామేదో ఘనకార్యం సాధించినట్లు ఫోజులు కొట్టుకుంటూ సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ లు పెట్టారు. దీంతో అమాయక యువకులు, విద్యార్థులు వీరిలా తయారవ్వాలనే తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.

### ఖమ్మంలో గ్యాంగ్ వార్ పై సీపీ సునీల్ దత్ సీరియస్

### సాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు

ఖమ్మంలో చోటుచేసుకుంటున్న అసాంఘిక శక్తుల ఆగడాలపై శనివారం ఖమ్మంలో రౌడీ షీటర్ల హల్చల్.. గ్యాంగ్ వార్ శీర్షికన ప్రభాతవార్త కథనం ప్రచురించింది. దీంతో సీపీ సునీల్ దత్ స్పందించారు. శాంతి భద్రతల కు విఘాతం కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచవద్దంటూ అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. దీంతో పోలీసు అధికారులు రౌడీ షీటర్ ఆగడాలపై, వారికి సహకరిస్తున్న అక్రమార్కులపై పోలీస్ మార్క్ చూపించేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

# కైలాపూర్ పద్మశాలి కుల సంఘం అధ్యక్షుడిగా పెద్ద నరసయ్య

చిట్యాల, అక్టోబర్ 04 ప్రభాతవార్త :



మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తులు కుల సంఘాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా చింతల పెద్ద నరసయ్య, ప్రధానకార్యదర్శిగా చింతల చిన్న సదానందం, కోశాధికారిగా చింతల రజనీకాంత్ లను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సంఘం పటిష్టత కోసం పారదర్శకంగా, వివక్షత లేకుండా తమ విధులను నిర్వర్తిస్తామని నూతనంగా ఎన్నుకున్న కమిటీ నిర్వాహకులు తెలిపారు. కమిటీ సభ్యులు ముదిగొండ నాగరాజు, చింతల రాజమౌళి, చింతల పెద్ద వీరయ్య, చింతల సుమన్, చింతల మహేందర్, చింతల రాజేందర్, బుద్ధారపు రవీందర్, పాశ్ గంటి మహేందర్, బిక్షపతి, మార్కండేయ, తిరుపతి, సాంబయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

టేకుమట్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామంలోని మాజీ సర్పంచ్ బిల్లా కంటి ఉమేందర్రావు, తల్లి బిళ్ళ కంటి సుగుణమ్మ (65) అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్రలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో బందెల సమ్మక్క (55) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య,టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు, మాజీ సర్పంచులు కొలిపాక రాజయ్య, ఉ ద్ధమారి మహేష్, ఒరుగంటి సధాకర్, టిఆర్ఎస్ మండల నాయకులు మారం లింగారెడ్డి, నాన్న వేణి కుమార్, రవీందర్, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తలరాత మారేనా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎంపికయ్యాయో.,వారు సమర్పించిన బిల్లులకు, వాస్తవానికీ మధ్య ఏదైనా అంతరముందో లేదో పరిశీలించడం అసాధ్యమైతే కాదుగానీ.,కష్టం మాత్రం తప్పదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈ స్కీం కింద ఎంపిక కాబడిన పాఠశాలల్లోని పురోగతిని ప్రభాతవార్త బృందం నేటినుంచీ ప్రత్యేకంగా అధ్యయనం చేయబోతున్నది. ఐతే ముందుగా అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం పాఠశాల నుంచి విశ్లేషణ మొదలెడుతున్నాం.

### నారంవారిగూడెం పాఠశాలకు కేంద్ర నిధులు

మండలంలోని నారంవారిగూడెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కూడా ఇందులో ఎంపికైంది. గత ఆర్థిక సంవత్సరానికి గానూ.,వారి లావాదేవీలను ప్రభాతవార్త ఆర్టిఐ ద్వారా సంపాదించింది. అందులోని అంశాలిలా ఉన్నాయి. వార్షిక పాఠశాల గ్రాంట్ రూ.75000, గ్రీన్ స్కూల్ రూ.109,500, యూత్ఎకో క్లబ్ రూ.20,000, టిఎల్ఎం గ్రాంట్ రూ.43500, సైన్స్ మ్యాథ్స్ సర్కిల్స్, ఎక్స్ పోసైర్ విజిట్స్, తదితరాలకు రూ.85000, బాలికల స్వీయరక్షణ, సేఫ్టీ సెక్యూరిటీలకు రూ.80000, స్పోర్ట్స్ ఇతర ఏక్టివిటీస్ కి రూ.రూ.65000, ఇలా మొత్తం అనేక కార్యకలాపాలకు గానూ ఏకంగా రూ.566850 ల గ్రాంట్ వచ్చింది. ఐతే ఇక్కడ అనేక సంశయాలు సహజంగానే కలుగుతాయి. ఉదాహరణకు ఈ పిఎం శ్రీ పథకంలో పేర్కొన్న గ్రీన్ స్కూల్ విభాగంలో పాఠశాల యాజమాన్యం అమలు చేయాల్సినవి ఏమంటే సోలార్ ఎనర్జీ స్థాపన, ఎల్ఈడి దీపాల అమరిక, న్యాచురల్ న్యూట్రిషన్ గార్డెనింగ్, ఎఫెక్టివ్ వేస్ట్ మేనేజ్మెంట్, వాటర్కన్సర్వేటివ్ హార్వెస్ట్, సస్టెయినబుల్ లైఫ్ స్టైల్ అండ్ క్లయిమేట్ ఛేంజ్ వంటివి ఉన్నాయి. మరి ఇవన్నీ ఈ స్కూల్లో అమలు జరిగాయా, ఆడిటర్లు ఆయా బిల్లులను క్షుణ్ణంగా అధ్యయనం చేశారా అంటే.,వాస్తవాలను పరిశీలిస్తే తప్ప మనమూ చెప్పలేం. ఎందుకంటూ సోలార్ ఎనర్జీ న్యాచురల్ న్యూట్రిషన్ గార్డెనింగ్ చేశారా లేదా అనేది విద్యార్థుల ద్వారా మాత్రమే తెలుస్తుంది లేదా పాఠశాల ప్రాంగణం చెప్పాలి. అదే విధంగా స్పోర్ట్స్ కి పెద్దపీట వేశారు. కానీ ఈ పాఠశాలలో చాలినంత ప్లేగ్రౌండ్ లేదనేది అందరికీ తెలిసిన విషయమే. అలానే సెల్ఫ్ డిఫెన్స్ పాఠాలు చెబుతున్నదెవరు, వారి పేమెంటు ఎంత అనే విషయాలను సమాచార హక్కు చట్టం ద్వారా జారీ చేయబడిన దాంట్లో వివరంగా లేదు. పిల్లలను పిక్నిక్ లేదా ఎస్కెర్షన్ తీసుకువెళ్ళిన ప్రాంతాలు, వాటి ఖర్చుల వివరాలు కూడా ఇందులో లేదు. అదేవిధంగా ప్రతీ అంశానికీ సంబంధించి సమగ్ర వివరాలు, క్షేత్రస్థాయితో సరిపోల్చుకున్నప్పుడు ఇందులోని నిగ్గు బయటపడుతుంది. విచిత్రమేమంటే ఇన్ని లక్షలు ఖర్చు చేస్తున్నా స్కూల్ బిల్డింగ్కి సున్నం వేయడానికి మాత్రం ఇందులో ప్రొవిజన్ లేకపోవడం విడ్డూరం. అందులో చదువుతున్న వారి విద్యా ప్రగతి సంగతి దేవుడెరుగు ఆ భవనాన్ని చూస్తే మాత్రం శిథిలమై కనిపిస్తుంది. ఇంకోటేమంటే సంబంధిత మండల విద్యాధికారికి ఈ స్కీంతో ఎలాంటి సంబంధం ఉండదు. నేరుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయమే అంతా తానై చూసుకుంటుంది. ఇందుకోసం ప్రత్యేక విభాగమే పనిచేస్తుంది. ఆడిటింగ్ వ్యవస్థ కూడా ఈ పథకంలో పగడ్బందీగా పనిచేస్తుందని చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల గ్రాంట్కు వాటి ఖర్చులకు సంబంధించి ప్రభాతవార్త అనేక ఆసక్తికర కథనాలను నేటినుంచీ అందించనున్నది.

# రేపటి ప్రజావాణి రద్దు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లా యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున, రేపు అనగా సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజలు ప్రజావాణి రద్దు విషయాన్ని గమనించి, సోమవారం ఐడిఓసి కార్యాలయానికి ఫిర్యాదులు ఇవ్వడానికి రావొద్దని ఆయన సూచించారు.

# మావోయిస్టులతో చర్చలు జరిపేదిలేదు

చర్ల,అక్టోబర్ 4,( ప్రభాతవార్త)

మావోయిస్టులు ఆయుధాలు వదిలిపెట్టి లొంగిపోవాలని లొంగిపొయినా వారికి పునరావాసం కల్పిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.శనివారం చత్తీస్ గఢ్ లోని జగదల్ పూర్ లో జరిగినఖిదసరా ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రభుత్వం తో శాంతి చర్చలపై మవోయిస్టు పార్టీ నుంచి వరుస లేఖలు వెలువడుతున్నాయని మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని అన్నారు. 2026 మార్చి కల్లా మావోయిస్టులను నిర్మూ లిస్తామని పేర్కొన్నారు. చర్చలకు కేంద్రం ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం సిద్ధంగా లేవని స్పష్టం చేశారు. లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసే వారికి మెరుగైన పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని లొంగిపోవాలని హితవు పలికారు.ఇప్పటికే మావోయిస్టుల నిర్మూలనకు పెద్ద ఎత్తున కూబింగ్ జరుగుతుందని దానిని మరింత ఉధృతం చేస్తామని అన్నారు.మావోయిస్టులు చివరి అంకంలో ఉన్నారని వారితో చర్చలు ఏం ఉండవని స్పష్టం చేసారు.

# జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో చోరీ

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ మేరకుశనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ నరసయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు దసరా సెలవులు కావడంతో ఇదే అదునుగా భావించి గుర్తు తెలియని వ్యక్తులు వంటగది తలుపు పగలగొట్టి వంట పాత్రలు ఎత్తుకెళ్లారు. సెలవుల అనంతరం పాఠశాల



పున:ప్రారంభం రోజున వంట కార్మికులు వంట చేసేందుకు గది వద్దకు వెళ్ళగా దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించారు. హెచ్ఎం లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యాయులతో వంట గది వద్దకు వెళ్లి పరిశీలించారు. వంట పాత్రలు లేకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ 15వేలు ఉంటుందని, ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# పిడుగుపాటుకు ముగ్గురికి గాయాలు కొత్తగూడెం ఆసుపత్రికి తరలింపు

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 : మండల పరిధిలోని ఎలకలొడ్డు సమీప అటవీ



ప్రాంతం, వ్యవసాయ పొలాల్లో పిడుగుపాటుకు గురై ముగ్గురికి గాయాలైన సంఘటన శనివారం



జరిగింది. రాంపురం గ్రామానికి చెందిన గిరిజన రైతులు వ్యవసాయ పొలంలో కోతులకు కాపలాగా వెళ్లారు. సాయంత్రం సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం రావడంతో దగ్గరలోని చెట్టు కిందకు వెళ్లారు. అదే సమయంలో పిడుగు పడటంతో కొర్రా జాను, కొర్రా కవిత, కొర్రా సంతు ముగ్గురికి



గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వారిని కాపాడేందుకు జోరు వానలో, సమీపంలోని వరదతో పొంగుతున్న వాగును దాటించి ట్రాక్టర్ ద్వారా గ్రామంలోకి తీసుకొచ్చేందుకు శ్రమించారు. గాయాలతో ఉన్న క్షతగాత్రులను వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం బాకీ ఉన్న డబ్బుల కోసం నిలదీయాలి

నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బాకీ ఉన్న డబ్బుల కోసం నిలదీయాలని బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగిశెట్టి కొమురయ్య అన్నారు. మండంలోని చిన్న గురిజాల గ్రామంలో శుక్రవారం వారు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని అధికారం లోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. కాబట్టి ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలల్లో ఓడించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మండల ఎన్నికల కన్వీనర్ కొమల్ల గోపాల్ రెడ్డి కోరారు. కాంగ్రెసు పార్టీ ప్రజలకు బాకి పడ్డ హామీలను బాకి కార్డు ద్వార ప్రచారం చేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం కోసం కార్యకర్తలు అందరూ కలిసి కృషీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కమిటీ సభ్యులు కోడారీ రవి,మోటురీ రవి,బండారి రమేష్,భూక్యా వీరన్న,గురిజాల



గ్రామ పార్టి అధ్యక్షుడు చిన్న పెల్లి నర్సింగం,మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య,మాజీ సర్పంచ్ గడ్డం రాజు,మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి,పుప్పాల బిమయ్య,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిక హరీష్,పోతు శంకర్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్,బొల్లం భక్కయ్య,మాజీ ఉప సర్పంచ్ కంకణాల రాజు,మండల యూత్ సహాయ కార్యదర్శి పుట్ట అఖిల్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎడ్ల రవీందర్,గ్రామ పార్టి కన్వీనర్ చిప్ప ప్రశాంత్,మాజీ ఎస్ఎంసీ ఛైర్మన్ కొమ్ము రవి, మినుముల దేవేందర్, దూడల ప్రకాశ్, చిప్ప రాజు, యశోద నరసింగం, పిండి శ్రీను,బుర ప్రశాంత్, మినూముల బిక్షపతి, మినుమూల పాపయ్య, మినుముల రాజయ్య, దరాబోయిన రవి,చిప్ప లింగయ్య, పుట్ట మధు,సమ్మెట రవి,సంద యాదగిరి, సంద సాంబయ్య,మినుముల అశోక్,మినుముల అభిరామ్,వెంగలదాసు సదయ్య,తడెం ఐలయ్య,పుట్ట చిన్న బిక్షపతి,మినుముల లచ్చన్న,వెంగళదాసు రాజు,పోషాల మల్లయ్య,పోశాల తిరుమలేశ్,రాయరాకుల కొమురయ్య,బుర యాదగిరి,గడ్డం బాబు,గుళ్లపెల్లి శ్రీరాం మూర్తి,గుళ్ళపెల్లి రవి,గుల్లపెల్లి కుమార్,గుళ్లపెల్లి రమేష్,కంది మల్లయ్య,మెరుగు ఎల్లయ్య పాల్గొన్నారు.

# గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

ఖానాపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఖానాపురంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజలకు పంచుతూ నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వ 22 నెలల కాలంలో రైతులకు తెలంగాణ ప్రజానీకానికి బాకీ పడ్డ రూపాయలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖానాపురం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల ఎన్నికల కన్వీనర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గుగులోతు రామస్వామి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం 420 హామీలతో ప్రజలను నమ్మించి ప్రజల గద్దెనెక్కిందని అన్నారు. నేడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. 24 నెలల కాంగ్రెస్ పాలనలో హామీలు అమలు చేయకుండా ఒక్క హామీ అమలు చేయకుండా సబ్బండ వర్గాలను మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు యూరి యా అందిం చాలని చేతగాని తనంలో ఉండడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. తెలంగా ణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బకాయి పట్టదని దీనిని నెరవేర్చి స్థానిక ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు.

## నేరాలు-దారుణాలు

# నాగన్నను పరామర్శించిన హస్త కళల చైర్మన్



తల్లాడ, అక్టోబర్ 04, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వైరా మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగన్నను రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సలహాలు పాటించి, విశ్రాంతి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి భాస్కరరావు, కటికి కిరణ్‌కుమార్, వేమిశెట్టి రమ, వెంకటేశ్వరరావు, తొండపు వెంకట కృష్ణ తదితరులున్నారు.

# మంగాపురంలో వ్యక్తి మృతి

తల్లాడ, అక్టోబర్ 04, ప్రభాతవార్త



మండల పరిధిలోని మంగాపురంకు చెందిన దూపాటి అంకంరాజు (50) అనారోగ్యంతో మృతిచెందారు. అంకంరాజు మంగాపురంలో విద్యా వాలంటీర్‌గా పనిచేసి ప్రస్తుతం మంగాపురం గ్రామ పంచాయితీలో పనిచేస్తు న్నారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా ఉండే అంకంరాజు మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది. అక్కడి ప్రజలకు తన వంతు సహకారం అందిస్తూ అకస్మాత్తుగా మృతిచెందడంతో విషాదం నెలకొంది. అంకంరాజుకు భార్య, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బట్రాజుల సంఘం నాయకులు పత్తిగడప రామకృష్ణం రాజు, పి. చిప్పలరాజు, పలువురు సహచరులు, మిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి, నివాళులర్పించారు.

# మానేరు వాగులో గల్లంతైన శవం లభ్యం

టేకుమట్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త:



మానేరు వాగులో గల్లంతైన అజ్మీర రాజేందర్ (40) మృతి దేహం కాల్వ పల్లి శివారు మానేరు వాగులో లభ్యమైనట్లు టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. అక్టోబర్ రెండున చిట్యాల మండలం గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన అజ్మీరా రాజేందర్ (40) అనే వ్యక్తి పని నిమిత్తం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి వెళుతున్న క్రమంలో మానేరు దాటుతూ లోతైన ప్రాంతంలో గల్లంతయి నీటిలో మునిగిపోయిన. విషయం తెలియగానే స్థానిక ఎస్సై దాసరి సుధాకర్, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో గాలింపు చర్యలు ముమ్మారుగా చేపట్టిన విషయం తెలిసిందే. కాగా గల్లంతయిన అజ్మీర రాజేందర్ (40) మృతి దేహం కాల్వ పల్లి శివారు మానేరు వాగులో లభ్యం కాగా సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై దాసరి సుధాకర్, వైద్యాధికారి సంఘటన స్థలానికి వెళ్లి శవ పంచానామా చేసి పోస్టుమార్టం నిర్వహించారు.

# బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గా రాజబాబు

కాటారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మంథని నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు కాటారం మండలం గారేపల్లి గ్రామానికి చెందిన మాన్నే రాజబాబును కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గా నియమించినట్లు తెలిపారు. నియమాకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రాజబాబు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసీ తోట జనార్ధన్, బిఆర్ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, కొండగోర్ల వెంకటస్వామి, పంతకాని సడవలి, వంగల రాజేందర్, తైనేని సతీష్, బోడ తిరుపతి, జాడీ శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-జడ్పీటీసీ అభ్యర్థి వాసురాజు గెలుపు తథ్యం**

**-రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీచేస్తున్న రైతు నాయకులు జడ్పీటీసీ అభ్యర్థి సాగి. శ్రీనివాసరాజు (వాసురాజు)తో పాటు ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణలు పిలుపు నిచ్చారు. శనివారం గంగోలు వద్ద వీవీఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ .. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని,అన్నదాత రైతన్న ఎరువులు సకాలంలో అందక అనేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే స్థితిలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి,మంత్రులు లేరని, కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కే పనిలో ఉన్నారని,తెలంగాణా రాష్ట్ర సంపదను దోచుకొని దాచుకొనే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం,మంత్రులు ఉన్నారని విమర్శించారు.మండలంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీచేస్తున్న జడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీ గెలిపించి మండలంలో పార్టీ ఆధిపత్యాన్ని రుజువు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు, జడ్పీటీసీ అభ్యర్థి సాగి శ్రీనివాసరాజు,మండల కన్వీనర్ కణితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డీ.జానీపాషా,మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ, లీగల్ సెల్ అడ్వైజర్ కొత్త మల్లేష్, పీఏసీఎస్ డైరెక్టర్‌లు బొల్లి వెంకటరావు,కాలువ పూర్ణయ్య, పిసోడి వెంకటేష్,పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు తునికి కామేష్, అపకా వీర్రాజు, సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు సమన్వయంతో పనిచేయాలి

**-లంకా శ్రీనివాసరావు**




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని రాజశేఖర్ కాంప్లెక్స్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు ( అబ్బులు) మాట్లాడుతూ .. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధిలోనూ సంక్షేమంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని, గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలంలో పేదవాడికి ఒక కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హత కలిగిన లబ్ధిదారులు రేషన్ కార్డుకు అప్లై చేసుకున్న 40 రోజుల్లో నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వంలో మండలంలో పేదలకు ఇల్లులు కూడా కేటాయించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దుమ్ముగూడెం మండల ప్రజలకు ఎమ్మెల్యే 1500 ఇందిరమ్మ ఇల్లులు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ లోపు ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, అలానే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు వైద్య సదుపాయం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని, ఎమ్మెల్యే నిధులతో దుమ్ముగూడెం మండలంలో మూడు కోట్లతో సిసి రోడ్లు నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆయన అన్నారు. అనంతరం దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహుల అభ్యర్థిత్వ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలియజేశారు. సమావేశంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ,దుమ్ముగూడెం మాజీ జడ్పీటీసీ అన్నే సత్యనారాయణ మూర్తి (సత్యాలు ), మాజీ సర్పంచులు మట్ట వెంకటేశ్వరరావు( శివాజీ), మడకం చందు, తెల్లం రామకృష్ణ, మడకం నాగేంద్ర, వర్ష చిన్నారావు,కట్టాం కృష్ణ, కంగాల వెంకటేష్,కణితి సమ్మయ్య,మాజీ ఎంపీటీసీలు తెల్లం భీమరాజు, సోడే తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోటమళ్ళ సుధాకర్, గడ్డం బాలాజీ, కుంజా శ్రీనివాసరావు, కెల్ల శేఖర్, కోడి చంటి, ఉబ్బా వేణు, తెల్లం నరేష్, మోతుకూరి శ్రీకాంత్, పొడియం సుబ్బారావు, కొండపల్లి నరేంద్ర, అల్లాడి వెంకటేష్, తోట రమేష్, కోర్స సీతారాములు,యంబడి అర్జున్ రావు, కనుకు ముత్తయ్య, గజ్జల ముత్యాలరావు, తోకల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# టిఫ్ఫ స్కానింగ్‌పై అవగాహన కల్పించాలి

**-5 నెలలు నిండిన గిరిజన గర్భిణీలకు తప్పనిసరిగా**

**- ఐటీడీఏ ఎండిహెచ్ఓ సైదులు**





**బూర్గంపహాడ్, అక్టోబర్ 5,ప్రభాతవార్త:**
మారుమూల మండలాల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలలోని మహిళలు ఎవరైనా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఐదు నెలలు నిండినవారికి తప్పనిసరిగా టిప్పా స్కానింగ్ చేయించే విధంగా అవగాహన కల్పించాలని ఐటీడీఏ ఎడిఎంహెచ్ ఓ డాక్టర్ సైదులు పీహెచ్సీ డాక్టర్లకు సూచించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు మొరంపల్లి బంజర పీహెచ్సీ ని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్యం తీరును పీహెచ్సీలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున పీహెచ్సీ పరిధిలోని గిరిజన గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ఇతర వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశం ఉన్నందున పీహెచ్సీలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలని, పీహెచ్సీలలో గర్భిణీ స్త్రీల నమోదు పెంచాలని, డెలివరీ కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని, పీహెచ్సీకి వచ్చే రోగుల పట్ల మర్యాద పాటించి వారికి సరైన వైద్య చికిత్సలు అందించి తగినన్ని మందులు అందించాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని, ఇంటి ముందు ఇంటి వెనక నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించేలా ప్రజలకు తెలియజేయాలని, డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండుట వలన దోమలు ప్రబలి మలేరియా, టైఫాయిడ్, డెంగు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పీహెచ్ సి లలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకొని, మలేరియా డెంగ్యూ మరణాలు సంభవించకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీసాహితి, పాయం శ్రీనివాస్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి అభ్యర్థి స్థానం స్థానికులకే కేటాయించాలి

**-కాంగ్రెస్ నేత వెంకటరమణారెడ్డి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండల జడ్పీటీసీ స్థానం జనరల్ అయినందున కాంగ్రెస్ పార్టీ స్థానికులకే అవకాశం కల్పించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పిలకా వెంకటరమణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ మండల సమస్యలు విషయంలో కానీ, స్థానిక పరిస్థితుల పట్ల స్థానిక నాయకులకు పూర్తి అవగాహన ఉంటుందని, పార్టీలో అధికారం ఉన్న లేకపోయినా మొదటి నుండి పార్టీని నమ్ముకున్న సీనియర్లకు అవకాశం కల్పించాలని, సమన్వయ నాయకత్వంతో సమిష్టి కృషితో ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాల పాటు, సర్పంచులు గెలిపించుకుంటామని వెల్లడించారు.




# ఆర్ఎస్ఎస్ శతవార్షికోత్సవ వేడుకలు



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ కాలనీ గమిడి సత్యనారాయణ, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, పగడాల గంగయ్య, కరుకు ప్రసాద్,కావూరు గోపి, కావూరి ప్రభాకర్, కుమారు ప్రవీణ్, చింటూ, ప్రసాద్, సాయి, సురేష్, కాలనీ యూత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**-వీరమాచినేని వినీల్**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల లక్ష్మీపతి అధ్యక్షతన శనివారం పర్ణశాల ఎంపీటీసీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరమాచినేని వినీల్ మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పర్ణశాల, ఎంపీటీసీ పరిధిలో ముఖ్య కార్యకర్తలతో ఎన్నికల్లో పార్టీ తరపున నిలబడబోయే అభ్యర్థుల గెలుపు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని,పార్టీ గెలుపు కోసం ఎంచుకునే వ్యూహాలు అమలులో జాగ్రత్త వహించాలని చర్చించారు. కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ ఎంపీటీసీ ఎంపీపీ స్థానాలు కైవసం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పర్ణశాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ అన్నారు. అనంతరం చిన్న నల్లబెల్లి, గౌరారం ఎంపీటీసీ పరిధిలలో కూడా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తెల్లం హరికృష్ణ, పర్ణశాల మాజీ ఎంపీటీసీ తెల్లం భీమరాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కంగాల వెంకటేష్, జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కనుబుద్ధి దేవా, మాజీ సర్పంచ్ సమ్మయ్య ,మట్ట నరసింహారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ది ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కారం నవీన్, కాంగ్రెస్ నాయకులు గోసంగి నరసింహారావు, కాగితాల శివకృష్ణ రెడ్డి, యాగ్గడి శ్రీనివాసరావు,రవి, దనగాం వంశీ, పర్ణశాల మాజీ ఉపాధ్యక్షులు సవలం భద్రయ్య మాజీ వార్డు మెంబర్లు వెంకటరమణ, పొడియం భద్రయ్య, చింత నరసింహారావు,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం...

- ప్రతి కార్యకర్త నాయకుడు ఏకమై కృషి చేయాలి...
- జిల్లాలో మళ్ళీ సత్తా చాటే సమయం ఆసన్నమైందని...
- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ...
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపు



కొత్తగూడెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త: సమయం ఆసన్నమైంది...ప్రతి కార్యకర్త, నాయకుడు కలిసి కట్టుగా కృషి చేసి పార్టీ తరపున బరిలో ఉండే వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మళ్ళీ సత్తా చాటే సమయం ఆసన్నమైందని, ప్రతి కార్యకర్త నాయకుడు ఏకమై కృషి చేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ ... స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈరోజు కొత్తగూడెంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం అశ్వారావుపేట, మధ్యాహ్నం ఇల్లందు నియోజకవర్గాల్లో కూడా శాసనసభ్యుల ఆధ్వర్యంలో ఈ దరఖాస్తు స్వీకరణ సమావేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.అదేవిధంగా సోమవారం ఉదయం పినపాక నియోజకవర్గంలో, మధ్యాహ్నం భద్రాచలం నియోజకవర్గంలో ముగింపు సమావేశాలు మరియు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి జడ్పిటిసి నియోజకవర్గానికి ముగ్గురు సభ్యులను నియోజకవర్గ కమిటీల ద్వారా ఎంపిక చేసి పంపించనున్నట్లు, అలాగే స్థానిక శాసనసభ్యుల సిఫార్సులు కూడా పరిగణనలోకి తీసుకుంటామని వివరించారు. సమావేశం ప్రారంభానికి ముందు దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అకాల మరణంపై చింతిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం వేదికపై ఉన్న నాయకులు మాట్లాడి, అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశం లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ లు మోతుకూరి ధర్మారావు, నాగ సీతారాములు, టీపీసీసీ సభ్యులు బాల శౌరి, ఏనుగుల అర్జునరావు, తోట దేవి ప్రసన్న, పసుపులేటి వీరబాబు, గడిపల్లి కవిత, కొత్వాల శ్రీనివాస్ రావు, కోనేరు చిన్ని, యడవల్లి కృష్ణ, బిక్కసాని నాగేశ్వరావు, జలీల్, మొహమ్మద్ ఖాన్, చీకటి కార్తీక్, రామ్ లక్ష్మణ్, సురేష్ నాయక్, గద్దల రమేష్, నూకల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# మరుగున పడ్డ ప్రజా మరుగుదొడ్లు

- ఎందుకు ప్రారంభించారు.. ఎందుకు తాళం వేసారు
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కొత్తగూడెం పట్టణ పరిధిలో నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు మరుగున పడిపోయాయని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు పబ్లిక్ ప్లేసులో మరుగుదొడ్లు నిర్మించాలని అనేక పోరాటాలు చేయగా గత ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట, హెడ్ ఆఫీస్ సెంటర్ వద్ద అదేవిధంగా బస్టాండ్ సెంటర్ లో నవభారత్ వారి ద్వారా నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు నేటి పాలకుల అసమర్థత వల్ల కొన్ని నెలలుగా తాళాలు వేసి దర్శనమిస్తున్నాయని, అధికారులు మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురాకపోవడం చాలా దౌర్భాగ్యమన్నారు.ప్రజల అవసరార్థం నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు ఎందుకు ప్రారంభించారు.. ఇప్పుడు తీయకుండా ఎందుకు తాళాలు వేశారని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లను ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- పాతికేళ్ల తర్వాత కలిసిన మిత్రులు...



రుద్రంపూర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: దాదాపు పాతికేళ్ల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో 1991 2001 సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వవిద్యార్థులు (సిల్వర్‌జూబ్లీ)కార్యక్రమాన్ని శనివారం రుద్రంపూర్ నాటి పాఠశాల నేటి సి ఈ ఆర్ క్లబ్బులో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా పాఠశాల ప్రాంగణంలోకి రాగానే ఒక్కసారిగా తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు 25 సంవత్సరాల వెనక్కి వెళ్ళిపోయారు. పాత స్నేహితులు అందరూ ఒక్క సారిగా కలవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా గడిపారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి తమను ప్రయోజకులుగా చేసిన గురువులను ఆత్మీయ సత్కారం చేసి వారి ఆశీర్వాదాలను పొందారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు, ఉపాధ్యాయులు దేవి దత్, శ్రీనివాస్, మూర్తి, మేకల రంగారెడ్డి, ఉపాధ్యాయినీలు సులోచన, సుభాషిని,విజయలక్ష్మి, మధురవాణి, జయ, రూత్ , సమన్వయకర్తలు మనోజ్. రాజేష్. వెంకటేష్. సౌజన్య. లావణ్య. సతీష్. నవీన్. సుజాత రాములు. కిరణ్ యుగంధర్ మహమూద్, రాకేష్, స్వాతి పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధన్బాద్ గ్రామములో ఉచిత మెడికల్ క్యాంప్



రుద్రంపూర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో భాగంగా ధన్బాద్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు శనివారం ధన్బాద్ పంచాయతీ కార్యాలయంలో చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభందించిన అవగాహన సదస్సు ను కల్పించి మరియు వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ యొక్క మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ , బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన వారికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభందించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్ధతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందివారు. ఈ ఉచిత వైద్య శిబిరాలు ఆగష్టు 26 వ తేదీ నుండి నేటి వరకు వికె కోల్ మైన్స్ ప్రభావిత 10 గ్రామాలకు నిర్వహించారు 750 మందికి పైగా పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకున్నారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి. ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం ఆర్ కే ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్‌టియూసి యూనియన్ గోపు కుమార్, ధన్బాద్ గ్రామ సెక్రెటరీ ఉపేందర్ మరియు గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- నేడు ఖమ్మంలో జరిగే ఆహ్వానసంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా



కొత్తగూడెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని, గ్రామకమిటీలు, వార్డు కమిటీలను అప్రమత్తం చేసి పోటీ చేసిన ప్రతి స్థానంలో సిపిఐ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు, జిల్లాలో సిపిఐని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు, కార్మికుల పక్షాన సిపిఐ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాలే సిపిఐ అభ్యర్థుల గెలుపుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమన్వయంతో వచ్చే పార్టీలు, రాజకీయ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నిత్యం ప్రజల్లో మమేకమయ్యే పార్టీ సిపిఐ ఒక్కటేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో అన్నివర్గాల ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారంకోసం కూనంనేని చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సర్పంచి, ఎంపిటిసి, ఏడిపిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యత మండల, గ్రామకమిటీలదేనని, ఈ ఎంపికలో ఎలాంటి వత్తిళ్లకు తావివ్వొద్దని సూచించారు. బలమైన అభ్యర్థులను, ప్రజల్లో ఉండే వారిని ఎంపిక చేసి పోటీలో నిలబెట్టి గెలిపించుకోవడం ద్వారా ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని గుర్తించాలన్నారు. డిసెంబర్ నెల 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నామని, బహిరంగ సభ విజయవంతంకోసం ఆదివారం ఖమ్మంలో ఆహ్వానసంఘం సమావేశం నిర్వహిస్తున్నామన్నారు, ఈ సమావేశానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, ఆహ్వానసంఘం సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని సూచించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, భూక్య దస్రు, మండలాల కార్యదర్శులు ధీటి లక్ష్మీపతి, కోమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ధనలక్ష్మీ, జక్కుల రాములు, రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



చుంచుపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకున్న దుర్గామాత అమ్మవారి శోభాయాత్ర వీధులలో వైభవంగా నిర్వహించారు . మండప నిర్వాహకులు వాహనాన్ని అలంకరించి అందులో అమ్మవారిని ఉంచి శోభయాత్రను ప్రారంభించారు . అమ్మవారి వాహనానికి గడపగడపకు మహిళలు నీళ్ళ పోస్తూ కొబ్బరికాయ కొడుతూ పూజలు చేశారు . మహిళలు నృత్యాలు చేస్తూ విద్యోల్లు పలికారు . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు పాటించాలి

- పోటీలో ఉండే అభ్యర్థులు స్థాయికి మించి ఖర్చు చేయరాదు
- నిబంధనలు పాటించి ప్రచారాలు నిర్వహించరాదు
- ఎంపీడీవో బయ్యారపు అశోక్

చండ్రుగొండ ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో బయ్యారపు అశోక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికల నిర్వహణపై శనివారం అధికారులు, గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోటిఫికేషన్ వెలుడినందున అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని తెలిపారు. మండలంలో 1 జడ్పీటీసీ 8 ఎంపీటీసీ స్థానాలు, 14 గ్రామ పంచాయతీలు, 134 వార్డు సభ్యుల స్థానాలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల కార్యాచరణ విడుదల చేసిందని తెలిపారు. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మాత్రమే ఖర్చును చేయాలన్నారు. జడ్పిటిసిగా నిలబడే వ్యక్తి రూ నాలుగు లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి 1.5 లక్షలు, సర్పంచు 2.5 లక్షలు, వార్డు మెంబర్ 50వేల రూపాయలు ఖర్చు మించరాదన్నారు. అలాగే అభ్యర్థుల నామినేషన్ ఖర్చు జడ్పిటిసి ఎస్టీ అభ్యర్థి 2500, జనరల్ అభ్యర్థి 5000 రూపాయలు,



చందుగొండలో కేవలం ఎస్టి అభ్యర్థి రిజర్వుడు, ఎంపీటీసీ ఎస్టీ అభ్యర్థి 1250, జనరల్ అభ్యర్థి 2500, సర్పంచ్ ఎస్టి అభ్యర్థి 500, జనరల్ అభ్యర్థి 1000, వార్డు సభ్యుడు ఎస్టి అభ్యర్థి 250, జనరల్ అభ్యర్థి 500 రూపాయలు నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే ఎన్నికల నియమాలు నిబంధనలు ప్రకారం బడి, గుడి, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ఎలాంటి ప్రచారాలు నిర్వహించ రాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పాపారావు, మండల పంచాయతీ అధికారి ఖాన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస చారి, రాజకీయ పార్టీల నాయకులు దారం గోవిందరెడ్డి, నల్లమోతు రఘుపతిరావు, నల్లమోతు వెంకటనారాయణ, ఎస్.కె ఉమర్, నరుకుల్ల వాసు, భోగి కృష్ణయ్య, చావలమడుగు రామరాజు, జానకిరాములు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన బాలుడిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన ట్రాఫిక్ ఏఎస్ఐ

- ఏఎస్ఐకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు, గ్రామస్తులు

చండ్రుగొండ ప్రభాతవార్త :

తండ్రి మందలించాడని ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటికి వెళ్లిన విద్యార్థి సునావత్ శ్రీధర్ ను కొత్తగూడెం ట్రాఫిక్ ఏఎస్ఐ రఫీ చాకచక్యంగా పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించి అందరి మన్ననలను అందుకున్నారు. ఈనెల 1వ తేదీన చంద్రుగొండ మండలం అన్నారం తండా గ్రామానికి చెందిన సునావత్ సాయిరామ్ తన కొడుకు కాలేజీకి వెళ్లడం లేదని శ్రీధర్ ను మందలించాడు. దీంతో ఆయన ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇల్లు వదిలిపెట్టి వెళ్లిపోయాడు. రెండు రోజులుగా ఎక్కడ ఆచూకీ తెలవకపోవడంతో పోలీసులు ఆశ్రయించారు. అందులో భాగంగా పోలీసులు కేసు నమోదు చేసి. విద్యార్థి ఫోటోను అన్ని పోలీస్ స్టేషన్లకు పంపారు. దీంతో శుక్రవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో ట్రైన్ కోసం ఎదురు చూస్తున్న బాలుడిని గుర్తించిన కొత్తగూడెం ట్రాఫిక్ ఏఎస్ఐ రఫీ విద్యార్థిని గుర్తించి వెంటనే చాకచక్యంగా పట్టుకొని వారి తల్లిదండ్రులకు సమాచారం



అందజేసి పోలీసుల సమక్షంలో తల్లిదండ్రులకు అప్పచెప్పారు. బాలుడని చాకచక్యంగా పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించడంలో ఏఎస్ఐ చూపిన చొరవను ఉన్నతాధికారులతో పాటు మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఎస్సీ ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్ ఏఎస్ఐ రఫీ నీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం వలనే సాధ్యం అవుతుందనీ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలంలోని పలు గ్రామాలలో శనివారం కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జగన్నాధపురం, నాగారం గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ల ఎన్నికల్లో



కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ధర్మసోత్ ఉపేందర్, కొండం పుల్లయ్య, పెండ్లి రామిరెడ్డి, బాదర్ల నాగేశ్వరరావు, బానోత్ బాలాజీ, కామాచారి, బ్రహ్మాచారి, కుమార్, నాగారం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని అన్నదానం ఎంతో పవిత్రమైనదని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ లోని శ్రీ షిరిడి సాయిబాబా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న సాయిబాబా 107వ పుణ్యస్థితి (సమాధి) పూజోత్స వాల్లో భాగంగా శనివారం సుమారు 1000 మంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. పూజారి దాసోజు సతీష్ ఆచార్యులు ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబాకు అఖండ దీపారాధన, ఉద్వాసన,ధుని పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం వస్తుందన్నారు. సాయిబాబా కు అన్నదానం ఎంతో ఇష్టమని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తల మండలి వ్యవస్థాపకులు ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు,మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ,గంధ మల్ల రాజయ్య,పాశం నాసరయ్య, గూడపాటి నాగేశ్వరరావు, ముదిగొండ శ్రీనివాసరావు,బొట్టు



రమేష్,చింతలచెరువు,జనార్దన రెడ్డి,మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న,వై వెంకటేశ్వరరావు, లోగాని సత్యనారాయణ,దోపలపూడి వెంకటేశ్వరరావు,పాశం నరసింహారావు,పాశం గోపాలరావు పెద్దింటి రాంబాబు,మహేందర్, ఉట్కూరి శ్రీను,వంగ రమేష్,రౌతు మల్లేష్,బర్ల అన్వేష్,శంకర్ రెడ్డి, అమృతవల్లి శైలజ, ముత్యాల కృష్ణవేణి, వరలక్ష్మి కృ. కృష్ణకుమారి, పార్వతమ్మ,ఆకుల కృష్ణవేణి, సునీత,జ్యోతి,విజయలక్ష్మి కృ. శివరంజని, సావిత్రమ్మ, గీత, సంధ్య, భాగ్యలక్ష్మి కృ.తదితరులు పాల్గొన్నారు.




# బ్యాంక్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి..

- ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నాగేంద్రబాబు

ములకలపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త :



ఖాతాదారులు బ్యాంక్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ బి నాగేంద్రబాబు అన్నారు. శనివారం ఎస్‌బిఐ పుసుగూడెం శాఖలో కుంజా ముత్యాలు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకానికి ఇన్సరెన్సు చేయించగా మరణానంతరం, నామినీ కుంజా వెంకటమ్మకు రూ.2,00,000 బీమా క్లెయిమ్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంజెజెబివై, పీఎంఎస్‌బివై(ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన), ఏపీవై(అటల్ పెన్షన్ యోజన) వంటి పథకాలతో పాటు ఎస్‌బిఐ అందిస్తున్న రుణ సౌకర్యాలు, చిన్న పొదుపు పథకాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రతి కుటుంబం ఈ పథకాలలో చేరి తమ భవిష్యత్తును భద్రపరమకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో క్యాషియర్ వెంకట ప్రవీణ్‌బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి అన్ని అనుమతులున్నాయి...

- తప్పుడు ప్రచారం చేయడం తగదు అన్ని అనుమతులతోనే నిర్మాణం చేసాము

పాల్వంచ టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:




అధికారులు, ఫైర్ సేఫ్టీ ఇలా అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతనే హెచ్ కన్వెన్షన్ హాల్ నిర్మాణం చేశామని, తప్పుడు ప్రచారం చేయడం తగదని కన్వెన్షన్ హాల్ యజమాని శ్యామల ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి స్పష్టం చేసారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ... పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామపంచాయతీ సమీపంలో నిర్మాణం చేసిన హెచ్ కన్వెన్షన్ హాల్ కు అన్ని అనుమతులు ఉన్నాయని, అయినప్పటికీ కొంతమంది పాత్రికేయులు కావాలనే తమ కన్వెన్షన్ హాల్ పై తప్పుడు ప్రచారం చేస్తూ బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్నారని ఆరోపించారు. తాను నిర్మాణం చేసిన హెచ్ కన్వెన్షన్ హాల్ స్థలంలో 2014లో బ్రిక్స్ ఫ్యాక్టరీ కోసం తీసుకోవడం జరిగిందని, 2016లో ఆ స్థలాన్ని భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి నుండి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. 1954 నుండి ఆ స్థలానికి అన్ని అనుమతులు ఉన్నాయన్నారు. ఆ భూమిలో మొదటిగా బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేద్దామని అనుకున్న తరుణంలో రెస్టారెంట్ కు పర్మిషన్ లేకపోవడంతో 2021లో హెచ్ కన్వెన్షన్ హాల్ నిర్మాణం ప్రారంభించామన్నారు. కన్వెన్షన్ హాల్ ప్రారంభానికి ముందుగానే తాసిల్దార్ కార్యాలయం నుండి నుండి నాలా కన్వెన్షన్ పర్మిషన్ తీసుకున్నానని, అదే విధంగా మున్సిపల్ పర్మిషన్ కూడా ఉందని, కన్వెన్షన్ హాల్ కు సంబంధించి అన్ని రెవెన్యూ రికార్డులు పరంగా తమ వద్ద ఆధారాలతో ఉన్నాయన్నారు. 2020 నుంచి కన్వెన్షన్ హాలుకు పన్ను కూడా చెల్లిస్తున్నామన్నారు. హెచ్ కన్వెన్షన్ హాల్ పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు వివిధ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు,

# నెరవేరని సంకల్పం..!

**- పర్యటక రంగంగా మారుస్తామన్న జిల్లా కలెక్టర్**

**- సంవత్సరంగా వస్తున్న నోచుకోని అభివృద్ధి**

**- ఎదురుచూస్తున్న పు బెల్లి గ్రామస్తులు**

ఇల్లందు రూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :



ఆ గ్రామం పర్యాటక రంగంగా అభివృద్ధి చెందితే తమతో పాటు చుట్టుపక్కల ఉన్న చిన్న గ్రామాల ప్రజలకు రైతులకు యువతకు, మహిళలకు, చేతివృత్తుల వారికి, చిరు దుకాణాల వ్యాపారులకు ఇలా ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనోపాధి లభించే అవకాశం ఉంది. ఎత్తయిన కొండలు, సెలయేర్లు, జలపాతాలు, కను సొంపు చేస్తున్న ప్రకృతి సోయగాలు, పచ్చని అందాలు, పూల వనాలు, సేద తీరేందుకు విశాలమైన స్థలాలు, రాకపోకలకు అనువైన రహదారులు, స్వచ్ఛమైన గాలి వాతావరణంతో పాటు కాలుష్య రహితమైన ప్రాంతం కావడంతో వీటిని అన్నింటికి మంత్రముగ్ధులైన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఇల్లందు మండలంలోని ఆ గ్రామాన్ని పర్యాటక రంగం గా తీర్చిదిద్దాలని సంకల్పించారు. అనుకున్న విధంగానే అధికారులను గ్రామ సందర్శనకు పంపించడంతోపాటు గ్రామ ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వేదికను ఏర్పాటు చేశారు. ప్రజలంతా కూడా సంతోషంగా తమ గ్రామం అభివృద్ధి చెందితే తమతో పాటు చుట్టుపక్కల ఉన్న మరికొన్ని చిరు గ్రామాల ప్రజలందరికీ ఆర్థికంగా జీవనోపాధి లభించి బతుకులు మారుతాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇది సరిగ్గా సంవత్సరం క్రితం మాటే అని చెప్పాలి. ఆ తర్వాత ఆ గ్రామంలో పర్యటక రంగం అభివృద్ధి మాట మాత్రం నేటి వరకు వినబడడం లేదు.. వివరాల్లోకి వెళితే..ఇల్లందు మండల పరిధిలోని పూబల్లి గ్రామపంచాయతీని పర్యటక రంగంగా అభివృద్ధి చేసి సందర్శకులు సందర్శించే విధంగా తీర్చిదిద్దుతామని గత సంవత్సరం క్రితం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆ గ్రామాన్ని సందర్శించినప్పుడు ప్రజలతో అభిప్రాయాలను తెలుసుకొని మాట ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఇల్లందు మండలంలోని అధికారులు హడావుడి పు బెల్లి గ్రామాన్ని సందర్శించారు. ఇల్లందు మండల కేంద్రం నుండి సుమారుగా 10 కిలోమీటర్ల దూరం ఉన్నా పు బెల్లి గ్రామం పర్యటన రంగంగా అభివృద్ధి చేసేందుకు కావలసిన సదుపాయాలు సౌకర్యాలు స్థలాన్ని పర్యవేక్షి ంచి వేదికను ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలు సూచనలు సలహాలు స్వీకరించారు. మరికొన్ని రోజుల తర్వాత గుడి ప్రాంగణం వద్ద డోజర్ తీసుకొచ్చి చెత్తా,చెదారం ,పిచ్చి మొక్కలు వాటిని శుభ్రం చేశారు. ప్రజలంతా పని ప్రారంభమైందని తమ గ్రామానికి తిరుగు లేదని అనుకున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి 10 గంటలు చమటోడ్చి పని చేసే బాధలేకుండా ఉన్న ఊర్లోనే ఉండి సందర్శకులకు సేవ చేస్తూ వారికి కావలసిన సదుపాయాలు సౌకర్యాలు సమకూర్చి ఆర్థికంగా ముందుకు వెళ్లవచ్చునని గ్రామ యువత కూడా బలమైన ఆశగానే ఉన్నారు. రైతులు కూడా తాము పండించిన పాడిపంటలు, కూరగాయలు నేరుగా ఇక్కడే గిట్టుబాటు ధరలకు విక్రయించుకోవచ్చు అని సంతోషపడ్డారు. చేతివృత్తుల పనివాళ్ళు కూడా తాము చేసిన హస్తకళ నైపుణ్యానికి తగ్గ ధరలతో పర్యటకంగా వచ్చే సందర్శకులకు విక్రయించి ఉపాధిని పొందవచ్చు అని సంబరపడ్డారు. కొంతమంది నిత్యవసర వస్తువులు, కిరణా షాపులు వచ్చే



సందర్శకులకు రుచికరమైన భోజన సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా వివిధ రుచులు గల హోటల్లో పెట్టుకోవచ్చని అనువైన స్థలాలను ఎంచుకున్నారు. ఇదంతా కొద్ది రోజుల సంబరంగానే మిగిలిపోయింది. జిల్లా కలెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చి సంవత్సరం గా వస్తున్న పనులు నేటికీ ప్రారంభం కాకపోవడంతో గ్రామ ప్రజలకు కూడా నిరాశ గానే ఉన్నారు. పర్యాటక రంగంగా అభివృద్ధి చెందితే తమ కష్టాలు తీరిపోతాయని ఎదురుచూస్తున్న పక్షంలో రోజురోజుకు ఆలస్యం అవుతున్న కొద్ది ఉత్సాహం నిరుత్సాహంగా మారుతుందని యువత అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇచ్చిన హామీ మేరకు పూబెల్లి గ్రామాన్ని పర్యటక రంగం గా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తే జిల్లాతో పాటు ఇల్లందు పట్టణ మండల పరిసర ప్రాంతాల వారు ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనోపాధి పొందడంతో పాటు ఆర్టీసీతో పాటు పలు ప్రైవేట్ వాహనాలకు ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

**- పనులు త్వరగా ప్రారంభించాలి: చీమల గణేష్**



పు బెల్లి గ్రామాన్ని పర్యటకంగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ మాట ఇచ్చారు. నేటికీ సంవత్సరం కావస్తున్న పనులు ఇంకా ప్రారంభం కాలేదు. ప్రజలంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. అధికారులు హడావుడిగా వచ్చి వినతులు, అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకున్నారు.. మాకు కావాల్సిన సౌకర్యాలు, సదుపాయాలను వేదికలో వ్యక్తం చేశాం. త్వరలోనే పర్యటక రంగంగా మార్చి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

**- గిరిజన సాంప్రదాయ వంటకాల రుచి చూపిస్తాం : మచ్చ వెంకటరమణ**



పూబెల్లి గ్రామం ఇల్లందు మండలం. పర్యాటక రంగంగా అభివృద్ధి చెందితే గిరిజన సాంప్రదాయాల వంటలతో పాటు హస్తకళ నైపుణ్యాలను సందర్శకులకు పరిచయం చేస్తామని ఆదివాసి గిరిజన మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీతో పర్యటకంగా పూ బెల్లి అభివృద్ధి చెందితే ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చు. మా బతుకులు బాగుపడతాయి మా ప్రాంతాన్ని పరిటాల రకంగా అభివృద్ధి చేస్తే బతుకులు బాగుపడతాయి. ఇల్లందు పట్టణ, మండల పరిసర ప్రాంతాల నుండి వచ్చే సందర్శకులకు ఆటో, జీపులు కిరాయిలు తిప్పేవారు ఆర్థికంగా సంపాదించుకోవచ్చు. ఆర్టీసీ శాఖ కూడా మంచి ఆదాయం సమ కూరుతుంది. ఇతర ప్రాంతాల నుండి వచ్చే యువత ఉపాధిపరంగా ఆదాయం పొందే అవకాశం ఉంది. వంటలు వండే గిరిజన మహిళలకు ఆదాయంతో పాటు రుచికరమైన భోజనం సందర్శకులకు పరిచయం చేస్తే గిరిజన సాంప్రదాయాల వంటకాలు జిల్లా, రాష్ట్రాల నలుమూలల విస్తరించి గిరిజన వంటకాలు ఖ్యాతిని గడిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# ఆదివాసి ప్రాంతాలను జనరల్ రిజర్వుడ్ చేయటం రాజ్యాంగానికి వ్యతిరేకం

**- స్థానిక ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఓడించండి**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా ముఖ్యుల సమావేశం ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ కార్యాలయం నందు జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు 2025 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తూ సర్పంచ్, ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను రిజర్వ్ చేస్తూ విడుదల చేసిన ప్రకటనలో ఆదివాసి ప్రజానీకం అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆదివాసిలకు రిజర్వ్ చేయకుండా జనరల్ కేటాయించడం భారత రాజ్యాంగానికి, ఐదవ షెడ్యూల్ కు వ్యతిరేకం. భారత ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవి ఖనిజ సంపాదనను దోచి పెట్టేందుకు దేశంలో ఆదివాసిల హననం ఒకపక్క కొనసాగిస్తుంటే. ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులను కాలరాస్తు ఐదవ షెడ్యూలును తుంగలో తొక్కుతున్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉండి ఎస్టీ రిజర్వుడ్ అయి ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల ప్రాంతాల్లోని సర్పంచ్, ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను కాంగ్రెస్ తన రాజకీయ ఆధిపత్యం కొరకు ఎస్టీ రిజర్వుడ్ చేయకుండా జనరల్ చేసింది. రాజకీయ ఆధిపత్యం కొరకు ఇలా చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేకం కూడా. కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాస్వామ్యాన్ని కూడా వ్యతిరేకం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్, జిల్లా నాయకులు ఉప్పరబోయిన రామ్మూర్తి, మల్లూరి సుగుణ, ఎ సాంబ, జె గణేష్, ఉమ తదితరులు పాల్గొన్నారు.



# భారత పౌరులు ఓటు హక్కును విధిగా వినియోగించాలి

**-బిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామల రవివర్మ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కులం,మతం,ప్రాంతం,జాతి రంగు,లింగం అనే తారతమ్యాలు లేకుండా రాజకీయాలకు సంబంధం లేకుండా అభాగ్యులకు అండగా నిలబడుతున్న వారినే ఎంచుకుని ఓటు హక్కు వినియోగించుకుని గెలిపించుకోవాలని బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులు శనివారం సామాజిక మాధ్యమాలు అయిన వాట్సాప్, ఫేస్బుక్, యుట్యూబ్ ద్వారా ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ ఫౌండర్ శ్యామల రవివర్మ మాట్లాడుతూ ... ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, పోలింగ్ రోజున ప్రభుత్వం సెలవు ఇస్తుందని, దేశ,రాష్ట్ర భవిష్యత్తును, అభివృద్ధిని నిర్ణయించడానికి ఓటు ఉపయోగపడుతుందని, డబ్బుకు,మద్యానికి ఓటు అమ్ముకోకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించిందని, కుల,మత, ప్రాంత,లింగ,జాతి,భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పించిందని వివరించారు. ప్రతి భారత పౌరుడు పార్టీ,ప్రాంతం,కులం అని కాకుండా మనిషి మంచోడా చెడ్డోడా,సేవాభావం ఉన్న వాడా లేక సంపాదనే లక్ష్యంగా ఉన్న వాడా అనే విషయాలు విచారించి తెలుసుకొని మంచి వ్యక్తికి ఓటు వేసి గెలిపిస్తే దేశం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు కణితి రాజు, గౌరవ సభ్యులు కట్టోజు రామకృష్ణ,మడివి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# యాచకులకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పర్ణశాల పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంపై ఆధారపడి బిక్షాటన చేస్తున్న 08 మంది యాచకులకు 40 కేజీల బియ్యం, నిత్యవసరాలను శనివారం గోసుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పర్ణశాల ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్, ఎంఈఓ సున్నం సమ్మయ్య, పర్ణశాల ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ప్రభాకర్, గ్రామస్తులు ఆకుల లక్ష్మీపతిరావు, ముక్కెర రాంబాబు, రిపోర్టర్ పూదోట సూరిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీ, జ్యోతి కుమార్, శ్రీనివాస్ పాల్గొనే బిక్షాటన ఉన్న చేసే వారికి నిత్యవసరాలను అందజేశారు. ఈ సందర్భంగా దాతల సేవలను కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమంలో బియ్యం అందించిన దాతలైన పర్ణశాల గ్రామస్తులలో జోగా వెంకటరమణ 10 కేజీల బియ్యం, ముక్కెర రాంబాబు 12 కేజీల బియ్యం, కాగితల కృష్ణవేణి 5 కేజీల బియ్యం, గురుబెల్లి విజయ 5 కేజీల బియ్యం , కుందువరపు రామాచారి 08 కేజీల బియ్యంతో పాటుగా గోసుల నాగేశ్వరరావు అందించిన నిత్యవసరాలను వారికి అందించారు. ప్రతి ఒక్కరికి 05 కేజీల బియ్యం, నిత్యవసరాలు జత చేసి పంపిణీ చేయడం చేశారు.

# స్థానిక సంస్థల్లో మహిళలకు అధిక స్థానాలు కేటాయింపు..

**- సర్పంచులు 12 మంది, ఎంపీటీసీలు 8 మంది..**



**సత్తుపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థలు ఎన్నికల జరపాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈనెల 9వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించడంతో అధికారులు అప్రమత్తమై స్థానిక సంస్థల్లో పోటీ చేసే స్త్రీ పురుష అభ్యర్థుల స్థానాలను అధికారికంగా ప్రకటించడం జరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ వేగా వాదనలు జరుగుతుండగా దీనిపై ఈ నెల 8వ తేదీన వాయిదా ఉండటంతో ఆరోజు కోర్టు ఇచ్చే తీర్పును బట్టి ఎన్నికలు జరుగుతాయా లేదా అనే సందేశం ప్రజాస్వామ్యవాదులు వ్యక్తం చేస్తున్నారు. సత్తుపల్లి మండలంలో 21 గ్రామ పంచాయతీల గాను స్త్రీలకు 12 గ్రామపంచాయతీలు కేటాయించగా మండలంలో 13 ఎంపీటీసీలకు గాను ఎనిమిది మంది మహిళల కేటాయించడం జరిగింది. ఈసారి ఈ స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే తే అత్యధిక స్థానాల్లో మహిళలకు అధికారం దక్కనుంది. గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు కేటాయించిన తీరు అధికారికంగా ఈ విధంగా ఉంది. కిష్టాపురం చెరుకుపల్లి పంచాయతీలు జనరల్ కేటగిరి కాగా, కిష్టారం, రేజర్ల ,జనరల్ మహిళలకు కేటాయించారు. బేతుపల్లి, కాకర్లపల్లి, రామానగరం, తుంబూరు, గ్రామపంచాయతీలు బీసీలకు జనరల్ కేటాయించగా, బుగ్గపాడు, గంగారం, రామ గోవిందాపురం, బిసిమహిళలు కేటాయించారు. పాకల గూడెం, సిద్ధారం,రుద్రాక్షపల్లి ,రేగళ్లపాడు ,ఎస్టి జనరల్ కేటాయించారు, గౌరి గూడెం, యాతాలకుంట, ఎస్టీ మహిళలకు కేటాయించారు. కొత్తూరు, తాళ్లమడ, ఎస్సీ జనరల్ కు కేటాయించగా, నారాయణపురం, సదాశివుని పాలెం, ఎస్సీ మహిళలకు రిజర్వ్ చేశారు.

**- ఎంపీటీసీలు...**

సత్తుపల్లి మండలంలో 13 ఎంపీటీసీలకు గాను రుద్రాక్ష పల్లి జనరల్ కాగా, చెరుకుపల్లి జనరల్ మహిళకు కేటాయించారు. కిష్టారం కాకర్లపల్లి బుగ్గపాడు బీసీలకు జనరల్ కేటాయించగా, రేజర్ల రామానగరం బిసి మహిళ లకుకేటాయించారు. సిద్ధారం, కిష్టాపురం, ఎస్టి జనరల్ కు కేటాయించగా, రామ గోవిందాపురం ఎస్టీ మహిళకు కేటాయించారు. బేతుపల్లి, తుంబురు, ఎస్సీలకు జనరల్ కేటాయించగా, గంగారం ఎస్సీ మహిళకు రిజర్వ్ చేసినట్లుపైన తెలిపిన రిజర్వేషన్లు అధికారికంగా ప్రకటించారు.

# సేవా తత్పరుడు ఈ "కనకేశు"డు

**- రైతుల కోసం సొంత ఖర్చులతో భోజన ఏర్పాట్లు**


**- ప్రతి ఒక్కరికి తోచిన సాయం చేసే సద్గుణం**

**- రాజకీయంలోను అధిష్టానం మన్ననలు అందరి మన్ననలు**

**- అందుకుంటున్న కాంపెల్లి**



రైతుల కోసము ఏర్పాటు చేసిన భోజన వసతి దృశ్యం ..



**పాల్వంచ టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**

ప్రస్తుత సమాజంలో చాలావరకు తాను తన కుటుంబం బాగుండాలని ఆలోచించే వారే ఎక్కువగా కనిపిస్తారు కానీ ఎన్ని పనులున్నా సమస్యలు ఒత్తిడిలు ఎన్ని ఉన్నా సరే తాను తన కుటుంబంతో పాటు సమాజం కూడా బాగుండాలని కోరుకునే వారు చాలా అరుదుగా కనిపిస్తారు అలా అరుదుగా కనిపించే వారిలో ఒకరే పాల్వంచ వ్యవసాయ పరపతి సహకార సంఘం ఉపాధ్యక్షుడు టిఆర్ఎస్ జిల్లా నాయకుడు కాంపెల్లి కనకేష్ పటేల్ అని చెప్పక తప్పదు ఎందుకంటే ప్రతిరోజు ఏదో ఒక విధంగా నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆపదలో ఉన్న వారిని అవసరం కోసం నిరీక్షి స్తున్న వారిని పలకరిస్తూ తనకు తోచిన సాయం చేస్తూ అందరి మనలను అందుకుంటున్నారు. తనకెందుకులే ఎవరు కష్టపడితే ఏంటి తాను తన కుటుంబం సుఖంగా ఉందిలే అనుకొని వెళ్లిపోయే మనస్తత్వం అతనిది కాదు తన కళ్ళ ముందు ఏదైనా సమస్య కనబడితే తన వంతుగా ఆ సమస్య పరిష్కారానికి ఎలా తోడ్పడాలని ముందు ఆలోచించి అడుగులు వేసే గొప్ప వ్యక్తిత్వం కలిగిన మనిషి తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసిన ప్రతి ఒక్కరు అభినందనలు కురిపిస్తున్నారు.

**- రైతుల కోసం సొంత ఖర్చులతో భోజన ఏర్పాట్లు**


యూరియా బస్తాల కోసం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వేచి ఉంటున్న రైతు సోదరులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. ఆకలితో ఉన్నటువంటి రైతులు భోజనాలు ఏర్పాటు చేసినటువంటి కాంపెల్లి కనకేష్ పటేల్ తాము పడుతున్న ఇబ్బందులను చూసి తమకు భోజనాలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసి అయన చల్లగా ఉండాలని, భవిష్యత్తులో పేద ప్రజలకు మరిన్ని సహాయ, సహకారాలు అందించాలని, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారి పక్షాన నిలబడాలని అన్నారు. తెల్లవారు జామునే లేచి యూరియా కోసం లైన్ లో నిలబడి పడిగాపులు కాసే రైతన్నలు... ఆకలేసిన లైన్ లో లేకుండా వెళ్తే... మల్లి తాము ఎనకై పోతే ఎలా అని అనుకుని ఆకలిని సైతం దిగ మింగుకొని ఉంటున్నారు. ఈ విషయాన్నీ గుర్తించిన కనకేష్ పటేల్ ఉంచితంగా భోజన వసతి కల్పిస్తున్నారు.

**- ప్రతి ఒక్కరికి తోచిన సాయం చేసే సద్గుణం**

ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ ను పలకరించగా ... పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని అందుకే వారికి మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నానని, మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రైతులు కష్టపడి పంటలు పండిస్తేనే సమాజం లోని ప్రతి ఒక్కరికి అన్నం దొరుకుతుందని, అలాంటి రైతులే పస్తులు ఉండాల్సి వస్తే కళ్ళ ముందు చూస్తూ వారికి ఎలా సహాయం చేయకుండా ఉంటామని, భవిష్యత్తులో రైతులకి ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చినా వారికి అండగా ఉంటానని, అలాగే సమాజంలోని పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని వారికి ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సమాజంలోని సహృదయం గల దాతలు రైతులకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

**- రాజకీయంలోను అధిష్టానం మన్ననలు**

ఇప్పటివరకు రైతుల కష్టాలు తెలిసి వారికి సాయం చేయాలనీ... అసలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ లేని విదంగా... పాల్వంచ లో కనకేష్ పటేల్ భోజన వసతి కల్పించడం తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు... వనమా కుటుంబం పార్టీని పెద్దగా పట్టించుకోకపోవడంతో జిల్లా బాస్ కొత్త లీడర్ కోసం పావులు కదుపుతున్నారు. ఒకవైపు కాపు దంపతులు నియోజకవర్గ బాధ్యతలు తీసుకో వాలని ప్రయత్నం చేస్తుండగా మరోవైపు పాల్వంచ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కంపెల్లి కనకేష్ పార్టీ ఇన్చార్జి కోసం అధ్యక్షతతో ఇటీవల కేటీఆర్ ను కలిశారు.. హైదరాబాదులో కేటీ ఆర్ ను కంపెల్లి కనకేష్ కలపడంతో కొత్తగూడెం టీఆర్ఎస్ లో జోరుగా చర్చ జరుగుతుంది.



కేటీఆర్‌తో కాంపెల్లి కనకేష్ పటేల్

# మనోహరంగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకులు కోటి రామస్వరూప్ ఆచార్యులు .. శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# పత్తి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్

**- శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ**

**- వరంగల్ ప్రాంతీయ మార్కెటింగ్ ఉప సంచాలకులు పద్మావతి**

**కొత్తగూడెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**


మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం కపాస్ కిసాన్ యాప్ వినియోగంపై సమగ్ర శిక్షణా కార్యక్రమం సాఫ్ట్‌వేర్ టెక్నికల్ బృందం సహకారంతో నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమం పత్తి రైతులకు మరింత సులభతరమైన, పారదర్శకమైన మరియు డిజిటల్ విధానంలో కొనుగోలు సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో చేపట్టబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ప్రాంతీయ మార్కెటింగ్ ఉప సంచాలకురాలు వి. పద్మావతి, సిపిఓ సంజీవరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ , వ్యవసాయ అధికారి బాబురావు తో కలిసి పాల్గొన్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ... కపాస్ కిసాన్ యాప్ రైతులకు ఒక సమగ్ర సమాచార వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పత్తి అమ్మకాల వివరాలు, రోజువారీ మార్కెట్ ధరలు, పంట తూకం వివరాలు మరియు చెల్లింపు సమాచారాన్ని సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. యాప్ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పెరిగి, రైతులకు సమయానికి న్యాయమైన ధర అందేలా చర్యలు చేపట్టినట్లు ఆమె వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ... డిజిటల్ టెక్నాలజీ వినియోగం ద్వారా రైతులు మధ్యవర్తుల దుర్వినియోగం నుండి రక్షి ంచబడతారని, మార్కెట్ లావాదేవీలపై స్పష్టమైన సమాచారం అందుకోవచ్చని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ రైతుల చేతుల్లో సమాచార శక్తిని అందిస్తున్నదని, దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ మాట్లాడుతూ... ఈ యాప్ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాల పనితీరులో సమయపాలన మరియు సామర్థ్యం పెరుగుతుందని, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా డిజిటల్ పద్ధతిలో జరగడం వలన నమ్మకం పెరుగుతుందని తెలిపారు.

## ఘనంగా అమ్మవారి విగ్రహాల నిమజ్జనోత్సవం

### - డప్పు నృత్యాలు, తీన్మార్ నృత్యాలతో శోభాయాత్ర

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 4. ప్రభాతవార్త:**







దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో గత 13 రోజులుగా పూజలు అందుకున్న అమ్మవారి విగ్రహాలకు శనివారం సాయంత్రం ఖమ్మం మున్నేరు నదిలో నిమజ్జనోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. శనివారం ఉదయం అమ్మవారి మండపాలలో దేవతామూర్తికి మంగళకరంగా తుది పూజలు నిర్వహించారు. లడ్డు పాటలు , అమ్మవారి చీరల వేలం పాటలు పోటా పోటీగా నిర్వహించిన అనంతరం ప్రత్యేక వాహనాలపై అమ్మవారి విగ్రహాలకు శోభాయాత్ర నిర్వహించారు. ప్రత్యేక పూలతో అలంకరించిన అమ్మవారి విగ్రహాలు ఉన్న వాహనం ముందు డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, తీన్మార్ నృత్యాలతో శోభయాత్ర కన్నుల పండుగగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అమ్మవారి విగ్రహాలు గాంధీ చౌక్ మీదుగా స్థానిక కాల్వోడ్డు మున్నేరు నదిలో నిమజ్జనోత్సవాన్ని జరిపారు. క్రేన్ల సహాయంతో అమ్మవారి విగ్రహాలకు మున్నేరు నదిలో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనోత్సవ ప్రక్రియను పోలీస్ శాఖ , మున్సిపల్ కార్పొరేషన్ శాఖ , రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, స్తంభాద్రి ఉత్సవ కమిటీ పర్యవేక్షి ంచారు. స్తంభాద్రి ఉత్సవ సమితి అధ్యక్షులు వినోద్ లాహోటి ఆధ్వర్యంలో దేవతామూర్తులకు నిమజ్జోత్సవాన్ని ప్రత్యేకంగా




## పత్తి - ధాన్యానికి మద్దతు ధర హామీకి పటిష్ట చర్యలు ప్రారంభం

### - రైతులకు న్యాయమైన ధరలు అందించడమే లక్ష్యం

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ప్రభాతవార్త, ఖమ్మం, అక్టోబర్ 4:**

వానాకాలం పంటలైన పత్తి, ధాన్యం పండించిన ప్రతి రైతుకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణను అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన "వానాకాలం ధాన్యం కొనుగోలు సిద్ధత - కపాస్ కిసాన్ యాప్" పై శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు లక్ష్యం భారీగారాబోయే సీజన్‌లో జిల్లాకు మొత్తం 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం నిర్దేశించామని అదనపు కలెక్టర్ తెలిపారు. అందులో 2.60 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం ఉంటుందని వివరించారు.కొనుగోలు అనంతరం 3–4 నెలల్లోపు మిల్లింగ్ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### - నాణ్యమైన ధాన్యం మాత్రమే కొనుగోలు:

తూర్పార తర్వాత నాణ్యమైన ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ కొలిచే యంత్రాలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు తప్పనిసరిగా ఉండాలని ఆయన ఆదేశించారు.మిల్లర్లను కొనుగోలు కేంద్రాల వద్ద అనుమతించవద్దని స్పష్టం చేశారు.

### - కపాస్ కిసాన్ యాప్ సౌకర్యాలు రైతుల కోసం :

పత్తి కొనుగోలు సులభతరం చేయడానికి కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు ఇంటి వద్ద నుంచే స్లాట్ బుక్ చేసుకునే సౌకర్యం కల్పించామని తెలిపారు.టోల్ ఫ్రీ నంబర్ : 18005995779,వాట్సాప్ సేవలు : 88972 81111మార్గంగా రైతులు సమాచారం పొందవచ్చని ఆయన సూచించారు.



### - పత్తికి మద్దతు ధర రూ.8110 క్వింటాల్

మార్కెటింగ్ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూ "ప్రస్తుతం మార్కెట్‌లో పత్తి ధరలు పడిపోతున్న నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడకుండా సిసిఐ ద్వారా మద్దతు ధర రూ.8110 (8 తేమకు) చెల్లించేలా చర్యలు ప్రారంభించాం" అని తెలిపారు.తేమ శాతం పెరిగే కొద్దీ ధర తగ్గుతుందని, రైతులు ఈ అంశంపై అవగాహనతో వ్యవహరించాలని సూచించారు.

### - సమన్వయంతో ముందుకు సాగాలి: అదనపు కలెక్టర్

సూచప్రతి మండలంలో ఉన్న కొనుగోలు కేంద్రాల సమస్యలను పరిశీలించి, తక్షణ పరిష్కారం కోసం అధికారులు చర్యలు చేపట్టాలని శ్రీనివాస రెడ్డి సూచించారు.రైతుల సౌలభ్యం కోసం క్లస్టర్ వారీగా కొనుగోలు ప్రణాళిక, హార్వెస్టర్ల పర్యవేక్షణ, ఏ.ఈ.ఓ. సర్టిఫికేషన్ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ సమావేశం లోజిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, పౌర సరఫరాల సంస్థ డీఎం శ్రీలత, ఏడీఏలు, ఏఓలు, ఏఈఓలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## హాస్పిటల్ కార్మికులకు విజయదశమి కానుక పంపిణీ

**ఖమ్మం వైద్య విభాగం ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలో 48 డివిజన్లో మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆధ్వర్యంలో వెజిటబుల్ మార్కెట్లో కార్మికులకు దుస్తులు కూరగాయల పంపిణీ అనంతరం టి ఆర్ ఆర్ ఆస్పత్రిలో ఆసుపత్రి సిబ్బందికి దుస్తుల పంపిణీ నిర్వహించడం జరిగింది.48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో తెలంగాణలో అతి పెద్ద పండుగ దసరా సందర్భంగా డివిజన్లో ఖమ్మం మున్సిపల్ సిబ్బందికి మరియు కూరగాయల మార్కెట్ కార్మికులకు టి ఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ సిబ్బందికి నూతన వస్త్రాలను వారి కుమారులు తోట రమేష్‌తోట లక్ష్మణ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామారావు మాట్లాడుతూ చెడు పై మంచి, దుష్టశక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రత్యేకగా జరుపుకునే పర్వదినం విజయదశమి అని ఈ పండుగ సంబరాలను నూతన వస్త్రాలను పంపిణీ చేయటం మాకెంతో ఆనందాన్నిస్తుందని. ప్రతి సంవత్సరం తమ మార్కెట్ కార్మికులకి మా డివిజన్ కార్పొరేషన్ సిబ్బందికి అందిస్తూ ఉంటామని ఈ సంవత్సరం మా చిన్న బాబు లక్ష్మణ్ నూతనంగా ప్రారంభించిన టి ఆర్ ఆర్ హాస్పిటల్ సిబ్బందికి కూడా అందించటం మా కుటుంబ సభ్యులకు ఈ పండుగ ఎనలేని సంతోషాన్ని కలిగించిందని ఆ అమ్మవారి ఆశీస్సులతో అందరి కుటుంబాలు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో చల్లగా సంతోషంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తోట రమేష్, తోట లక్ష్మణ్, వెంకట్ , చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా, కునుపూరి మహేష్, రవీందర్, ఆకుల సత్యం నవీన్, మేచినేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి నిమజ్జన ఘాట్లను పరిశీలించిన అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

దుర్గాదేవి విగ్రహాల నిమజ్జన వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలోని కాల్వ వోడ్డు నిమజ్జన ఘాట్ ను సందర్శించి, పరిస్థితులను సమీక్షి ంచిన అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు... అదేవిదంగా నిమజ్జన ఏర్పాట్లు, బందోబస్తును పరిశీలించి, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పోలీసు పహారా పెంచి, సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



## రితన్య వాలంటరీ బ్లడ్ సెంటర్‌ను ప్రాంభించిన డీఎంఅండ్‌హెచ్‌ఓ

### - రక్తదాన ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలి

**ఖమ్మం వైద్య విభాగం ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో రితన్య ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రితన్య వాలంటరీ బ్లడ్ సెంటర్‌ను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి బి.కళావతి బాయ్ శనివారం ప్రారంభించారు. బ్లడ్ సెంటర్‌లో మిషనరీలు, ఇతర పరికరాలను పరిశీలించిన ఆమె నిర్వాహకులతో మాట్లాడారు. గతంలో ప్రమాదాల బారిన పడిన వారికి రక్తం అత్యవసరమైనదని, ఇప్పుడు వారితో పాటు తలసేమియా చిన్నారులకు రక్తం నిరంతరం అందించాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రక్తదానం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రాక్తదాన ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. వలీవ్ క్రిఫ్టో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ జి.భారవి, జి.సుజాత, ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రెహాన బేగం, డాక్టర్ కోటేశ్వరరావు, ప్రముఖవైద్యులు గొంగూర వెంకటేశ్వరరావులు పలు విభాగాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీ ప్రదీప, సంకల్ప సంస్థ సంయుక్త కార్యదర్శి కస్తూరి, ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాదికారి పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పల్లవికి జాతీయ అవార్డు అభినందనీయం

### - బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం అక్టోబర్ 4, ప్రభాతవార్త :**



తాళ్లూరి పల్లవి కి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అభినందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా నిలిచిన పల్లవి, న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శనివారం జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతీయ అవార్డు స్వీకరించింది. "గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన పల్లవి దేశ స్థాయిలో ఇంత గొప్ప గుర్తింపు పొందడం స్థానిక యువతకు ప్రేరణ కలిగించే విశేష ఘనత" అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పల్లవిని మాత్రమే కాకుండా, ఆమె విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజిత దంపతులను కూడా ఆయన అభినందించారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### - మణుగూరు ఏరియా స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్‌లో జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 04 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శనివారం స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమాన్ని స్థానిక జీఎం కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ పాల్గొని మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సింగరేణి ఉద్యోగులు అందరూ స్వచ్ఛత క్యాంపెయిన్‌లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 31 వరకు సింగరేణి వ్యాప్తంగా స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపారు.



తొలుత పరిశుభ్రత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు ఆర్.శ్రీనివాస్, డి. వెంకటరామారావు, ఎస్. రమేష్, అనురాధ, శివప్రసాద్, నాగ రమేష్, జె. శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, సింగు శ్రీనివాసరావు, వి. రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ముగింపు ఉత్సవాలు

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అశ్వాపురం మండలం మొండికుంట రాజీవ్ స్ట్రీట్ లో రాజీవ్ స్ట్రీట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు నవరాత్రులు పూజలందుకొని ఊరేగింపుగా గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ భక్తుల నీరాజనాలు అందుకుని నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహం ముందు భక్తులు అంగరంగ వైభవంగాభక్తులు నృత్యాలు చేస్తూ అమ్మవారిని సాగనంపారుఅమ్మవారికి ఈ నవరాత్రుల సందర్భంగా అలంకరించిన చీరలను వేలం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు



గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 4:

ఈనెల 4 నుండి 12 వరకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ స్లోగన్ లో భాగంగా శనివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్ ఆధ్వర్యంలో రిజర్వు మరియు సివిల్ పోలీసు అధికారులు వారి జీవితంలో ఎదుర్కొనే ఆందోళన నిరాశ మానసిక స్థితిగతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ పోలీసు అధికారులు వారి దైనందిన జీవితంలో ఎదుర్కొనే ఆందోళన నిరాశ మరియు ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ వంటి సమస్యల గురించి వివరించారు.అనంతరం సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ వారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం




మంచి పరిణామం అని ఇది సమాజానికి అవసరం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామచంద్ర రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ సాతులూరు సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి..

ఇల్లెందు అర్బన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలనిహెల్ప్ ఎవర్ ట్రీ ఫౌండేషన్ సభ్యులు పిలుపునిచ్చారు. శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భాగంగా నిర్వహిస్తున్న డ్రగ్స్ వ్యతిరేక అవేర్నెస్ ప్రోగ్రాం పోస్టర్స్‌ను ఇల్లెందు డీఎస్పీ ఎన్. చంద్రభాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ యువత జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. డ్రగ్స్ మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయికి



వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తున్న హెల్ప్ ఎవర్ ట్రీ ఫౌండేషన్ సభ్యులను డీఎస్పీ ఎన్. చంద్రభాను, సీఐ తాటిపాముల సురేష్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఎవర్ ట్రీ సభ్యులు కారం శ్రావణ్, ఎన్జీఓ జనరల్ సెక్రెటరీ బొల్లి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఊరేగింపు ఉత్సవాల్లో ధర్మకర్తలపై తోపులాట.

### - విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌పై దాడి చేసిన స్థానికులు..

### - నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపించిన పోలీసులు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీలో అమ్మవారి ఉత్సవంలో భాగంగా పెద్దమ్మ తల్లి ఆలయ ధర్మకర్త సభ్యులకు మరియు స్థానిక జగన్నాధపురం, కేశవాపురం గ్రామస్తుల మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాట ముదిరి గొడవకు కారణం అవుతున్న సమయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అది గమనించి అటు ఆలయ కమిటీ వారిని ఇటు గ్రామస్తులను శాంతింప చేసే క్రమంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పై స్థానికులు దాడి చేయడం గమనార్హం. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగినది. అనంతరం విచారణ చేపట్టి కానిస్టేబుల్ పై దాడికి పాల్పడిన వ్యక్తిని రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ విషయంపై పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ వివరణ కోరగా కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు అడపా నాగేంద్రబాబు రిమాండ్ ను తరలించడం జరిగినది తెలియజేశారు.

## యువతి కాలులో నుంచి బయటపడ్డ సీస పెంకులు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:

వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ యువతి కాలులో గుచ్చుకున్న సీసా పెంకుల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొత్తగూడెంకు చెందిన ఓ యువతి తన కాలులో సీసం పెంకు గుచ్చుకుందని పది రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళింది. అయితే సదరు వైద్యులు పరిశీలించి కాలులో ఒక సీసం పెంకు ఉందని బయటికి తీసి కుట్లు వేసి పంపించారు. అయినా కానీ నొప్పి తగ్గకపోవడంతో సదర్ యువతి మరల డ్రెస్సింగ్ చేసుకోవాలని అనుకొని కట్టు విప్పి చూడగా ఇంకొక సీస పెంకు బయటపడింది. భయాందోళనకు గురైన సదరు యువతి మరల వైద్యులను సంప్రదించగా వారు క్షుణ్ణంగా పరిశీలించి ఇంకా ఆరు సీస పెంకులను బయటికి తీశారు. వైద్యులు, సిబ్బంది తీరుపై సదరు యువతి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




## అన్ని పార్టీలు ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

### - ఎన్నికల ప్రక్రియలో ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు

### - మణుగూరు ఎంపీడీవో టీ.శ్రీనివాసరావు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 04 :



అన్ని రకాల పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని,ఎన్నికల ప్రక్రియలో ఏ రకమైన ఉల్లంఘనలు చేసినా కఠిన చర్యలు ఉంటాయని,ఇప్పటికే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) అమలులోకి వచ్చిందని మణుగూరు ఎంపీడీవో టీ.శ్రీనివాసరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో స్వేచ్ఛ, నిష్పక్షపాతం,శాంతియుతంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఎన్నికల ప్రక్రియలో ఎవరైనా సరే ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తొలుత ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించి అవసరమన మార్గదర్శకాలు అందజేశారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూవో స్వర్ణలతా లెనినా, తహసీల్దార్ అద్దంకి నరేష్, మణుగూరు సీఐ పాటి నాగబాబు, ఎంఈవో స్వర్ణజ్యోతి, డీటీలు రాజేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల రిజర్వేషన్లను రద్దు చేయాలి

### -ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోలం హరిశంకర్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 04 :



స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ప్రవేశపెట్టిన గిరిజనేతరుల రిజర్వేషన్లను రద్దు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోలం హరిశంకర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరులో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి, కొమరంభీం, ఆసిఫాబాద్, అదిలాబాద్ జిల్లాలో జడ్పీ ఛైర్మన్ పదవులు ఆదివాసీలకు మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు అవకాశం కల్పించే రొటేషన్ పద్ధతి వెంటనే నిలిపివేయాలన్నారు. 1/70 చట్టం, పీసా చట్టం 1976 వంటివి ప్రభుత్వం ప్రభుత్వం కల్పించిదని, ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంకే ఉందన్నారు. ఈ సమావేశంలో టి.రవికుమార్, సీహెచ్.రామకృష్ణ, ఎం.ప్రసాద్, పి. వీరభద్రం, రాంబాబు, నాగేందర్, కుమారస్వామి, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

**- అమ్మవారిని దర్శించుకున్న జబర్దస్త్ ఫ్రేమ్ వినోద్**

**- భక్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు**

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**

24 ఏరియా చరిత్రలో మొట్టమొదటిసారి స్థానికులంతా సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న దశరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. 11 రోజులపాటు శ్రీ దుర్గాదేవి 11 అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అమ్మవారిని రోజుకు ఒక అవతారంలో అలంకరించి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలంకరణ సరస్వతి పూజ హనుమాన్ చాలీసా హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయం సాయంత్రం భారీ సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఇది ఇలా ఉండగా నిర్వాహకులు దసరాల శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి కుటుంబానికి ఇక్కడికి హాజరైన భక్తులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..



**- అమ్మవారిని దర్శించుకున్నది జబర్దస్త్ వినోద్**

24 ఏరియాలో ఏర్పాటు చేసుకున్నటువంటి దసరా శివరన్నవరాత్రి ఉత్సవాల మండపం వద్దకు జబర్దస్త్ లో నటించే జబర్దస్త్ ఫేమ్ వినోద్ అలియాస్ వినోదిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఇక్కడ ప్రేక్షకులను అలరించారు భవిష్యత్తులో జరిగే ఈ కార్యక్రమానికి ఇల్లందుకు విచ్చేస్తే తప్పకుండా ఈ ఏరియాకు హాజరై అమ్మవారిని దర్శించుకుంటారని తెలుపుతూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# దామోదర్ రెడ్డి అంత్యక్రియలో మడత..

**ఇల్లందు టౌన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**

ఉమ్మడి నల్గొండ జిల్లా తుంగతుర్తి లో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియల్లో ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పాల్గొన్నారు. దివంగత, మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డికి స్వయాన సోదరుడైన దామోదర్ రెడ్డి గత కొంతకాలంగా



అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. శనివారం ఆయన అంత్యక్రియలను తుంగతుర్తిలో నిర్వహించారు. మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఇల్లందు నుండి తరలి వెళ్లారు.

# ఆదివాసి సంఘాల ఉమ్మడి అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలుపుతాం: జేఏసీ

**- జెడ్పిటిసి ఎన్నికల్లో ఆదివాసియేతర నాయకులకు**

**ఓటుతో సమాధానం ఇస్తాం**

**గుండాల, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

వచ్చే ఎన్నికల్లో జడ్పిటిసి అభ్యర్థిగా ప్రధాన పార్టీలు ఆదివాసి ఏతర అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలిపేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆదివాసి సంఘాల ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపి ఓటుతో సమాధానం ఇస్తామని జేఏసీ నాయకులు అన్నారు. మండలంలోని యాపలగడ్డ గ్రామ సమీపంలో శనివారం పగిడిద్దరాజు గద్దెల ఆవరణంలో జరిగిన ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పూనేం రమణబాబు అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ,గుండాల జడ్పీటీసీ స్థానం గుండాలలో 95శ/. శాతం ఆదివాసి జనాభా ఉన్న ఏజెన్సీలో ప్రధాన పార్టీలు స్థానికేతర సభ్యులను కేటాయిస్తే ఆదివాసీల ఆగ్రహాని చెవిచూడాల్సిందేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి సంఘాల ఐక్యమత్యంతో గిరిజనేతర రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక జడ్పిటిసి ఎన్నికల్లో ఆదివాసి సంఘాల ఉమ్మడి అభ్యర్థి బరిలోకి రావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఐదో షెడ్యూల్డ్ ప్రాంతమైనటువంటి గుండాల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నేతలరలకు ప్రధాన పార్టీలు గిరిజనేతర అభ్యర్థికి పట్టం కట్టి ఆదివాసి హక్కులకు భంగం కలిగించే విధంగా చర్యలు ఉంటాయని ఆరోపించారు.

,1976లో దొడ్డిదారిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు చేసిన ద్రోహం ఎన్నటికీ మరిచిపోరని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంతంలో హరితహారం పేరుతో ఆదివాసుల పోడు భూముల్ని స్వాధీన పరుచుకొని ఆదివాసి ప్రజల్ని మోసం చేసిందని ఏజెన్సీ డీఎస్సీ వేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందని, జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా జీవో నెంబర్ 3 అంశంపై మాట్లాడలేదని,1/70 చట్ట సవరణ అని గతంలో బి.ఆర్.ఎస్ నాయకులు అసెంబ్లీలో మాట్లాడితే గిరిజన శాసనసభ సభ్యులు పక్కనుండి బల్ల గుద్దేరే తప్ప దాని విమర్శించలేదన్నారు. ఈ ప్రాంత ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని ఇలాంటి గిరిజనేతర రాజకీయ పార్టీలకు ఓటు తోటే బుద్ధి చెబుతామని ఆదివాసి సంఘాలు గిరిజనేతర పార్టీలని హెచ్చరిస్తూ, ఆదివాసి సమాజం స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానికతను కాపాడుకోవడానికి భాగ్యస్వాములై రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పెండకట్ల మహేందర్, తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి ఊకే రామకృష్ణ,మోకాళ్ళ కన్నయ్య, వజ్జ ఎర్రయ్య, జేఏసీ కన్వీనర్ పెండకట్ల నాగరాజు, అరేం సందీప్, జబ్బ, సుదర్శన్, గోగ్గేలా సుధాకర్,పూనేం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం...

**- ప్రతి కార్యకర్తను కంటికిరెప్పల కాపాడుకుంటాం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**

**గుండాల, అక్టోబరు 4 ప్రభాతవార్త :**



స్థానిక ఎన్నికల్లో మా పార్టీ సత్తా చాటుతుందని ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. మండల కేంద్రంలో శనివారం సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా గుండాలలో సిపిఐ పార్టీ ప్రజల పక్షాన ఉందని, గిరిజన ప్రాంతం అయినటువంటి గుండాలలో పోడు భూములకు పట్టాలిపించడంలో ఎనలేని కృషిచేసిన చరిత్ర సిపిఐ పార్టీకే ఉందన్నారు. భారతదేశంలోనే 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు. సిపిఐ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో పోటీలో ఉండే ప్రతి సిపిఐ అభ్యర్థిని గెలిపించాలని గెలుపులో భాగంగా ప్రతి కార్యకర్త ఎన్నికలకు సంసిద్ధం అవ్వాలని కోరారు. డిసెంబర్ 26న ఖమ్మంలో పెద్ద ఎత్తున జరిగే శతజయంతి ముగింపు ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ పార్టీ చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ రాజకీయ పార్టీల నుంచి మోకాళ్ళ సమ్మయ్య (కుమార్), ఎస్కే సాహెబ్ ఇరువురి సారథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి 30 కుటుంబాలు జిల్లా కార్యదర్శి సాబీర్ పాష చేతుల మీదుగా సిపిఐ లో చేరారు. ఆపరేషన్ కదా పేరుతో ఆదివాసులను అడవికి దూరం చేసే కుట్రాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పక్కనపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు వాగబోయిన రమేష్, కొమరం హనుమంత తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి**

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేస్తుందని సిఐటియు జిల్లా సహయ కార్యదర్శి అబ్దుల్ నబీ అన్నారు. శనివారం మండల పరిధిలోని సోంపేట బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ లలో పనిచేస్తున్న డైలీ వేస్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సరైన వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. వెట్టిచాకిరి చేయిస్తూ ఇవ్వాల్సిన జీతాలను ఇవ్వడం లేదన్నారు. నూతన మెనూ ప్రకారం పని భారం మరింత పెరిగిందని టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత వేతనాలు చెల్లించాలని, మృతి చెందిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, పూర్తి కాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనం చెల్లించాలని తదితర డిమాండ్లతో గత 23 రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డైలీ వేజ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మణ్, లక్ష్మీ ్మనారాయణ, రామ్ కళా, మంగ, స్వామి, తారాబాయి, నాగేశ్వరరావు, నగేష్, కుమార్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన రీజినల్ స్థాయి క్రీడలు

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**

వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 202526 గాను ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన రీజినల్ స్థాయి మణుగూరు ఇల్లందు ఏరియా క్రీడా పోటీలను ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల శారీరక దారుఢ్యం మానసిక ఒత్తిడి పెంపొందించుకోవచ్చని, ఉద్యోగులు తమ రోజువారి విధులలో భాగంగా ప్రతిరోజు 30 నిమిషాల పాటు తప్పకుండా వ్యాయామం చేయాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటామని, క్రీడల వల్ల క్రీడాకారులకు ఒక క్రమశిక్షణ ఏర్పడుతుందని, ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఈ క్రీడలను నిర్వహిస్తుందని యువ ఉద్యోగులు క్రీడలపై మక్కువ చూపి క్రీడలలో రాణించి ఇల్లందు ఏరియాకు మంచి పేరును తీసుకురావాలని తెలిపారు. తదుపరివారు క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ, బాల్ బాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జిఎం డి.రామస్వామి, యాక్టింగ్ డీజిఎం పర్సనల్ బోడ శ్యాం ప్రసాద్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ జే.వెంకటేశ్వర్లు, సీనియర్ పి.ఓ క్రీడల గౌరవ కార్యదర్శి వి.అజయ్, క్రీడల సమన్వయకర్త కాలవల



# అంగరంగ వైభవంగా అమ్మవార్ల ఊరేగింపు

## పట్టణంలో ఆధ్యాత్మిక శోభ నిమజ్జనోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:*

గత 10రోజులుగా విశేష పూజలందుకున్న అమ్మవార్ల ఊరేగింపు మహోత్సవంఅశ్వారావుపేట పట్టణ వ్యాప్తంగా శనివారం అంగరంగ వైభవంగా సాగింది. దసరాపురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంతో పాటు పాతరామాలయం వద్ద, గౌడ బజార్, వడ్డెర బజార్, కోట మైసమ్మ తల్లి దేవాలయంవద్ద, నందమూరి కాలనీ, డ్రైవర్స్ కాలనీ, గోగులబంధం, జంగారెడ్డిగూడెంరోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్లకునిమజ్జనోత్సవాన్ని కన్నుల పండువగా, శోభాయమానంగా నిర్వహించారు. వాసవిదేవాలయంలో 50వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గత 10రోజులుగా విశేషపూజలందుకున్న అమ్మవారి నిమజ్జనోత్సవం శనివారం ఘనంగా సాగింది. దేవస్థానకమిటి, ఉత్సవ కమిటి, ఆర్యవైశ్య సంఘం, వాసవీయూత్, వాసవి మహిళ సంఘం, వాసవిక్లబ్, చాంబర్ ఆఫ్ కామర్స్ వారిచే మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు,తీన్మార్ నృత్యాలతో బాణసంచా కాల్చుతూ అమ్మవారి శోభాయాత్ర పట్టణపురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది. చాంబర్ఆఫ్ కామర్స్ ఊరేగింపునేపథ్యంలో శనివారం మద్యాహ్నం నుండి దుకాణాల బంద్‌కు పిలుపునివ్వడంతోవ్యాపారస్థులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటి ఉత్సవ కమిటి సభ్యులు,ఆర్యవైశ్య సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, మహిళలు, యువత,చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకపక్క చిరుజల్లులుపడుతున్నప్పటికి ఓ మాత్రం ఉత్సాహం తగ్గకుండా భక్తిశ్రద్ధలతో అమ్మవార్లఊరేగింపులను జరిపారు. దీంతో పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.









# పామాయిల్ సాగుతో రైతులకు మహార్దశ

రాష్ట్రంలో 10లక్షల ఎకరాల్లో సాగు విస్తరణకు ప్రణాళిక

రేవంత్ నాయకత్వంలో రైతు సంక్షేమం కోసం లక్షన్నర కోట్లు ఖర్చు

ఏ ప్రభుత్వంలో ఉన్న రైతు సంక్షేమం కోసం పనిచేశా

దేశంలో ఆయిల్‌ఫామ్ హబ్‌గా తెలంగాణ

పామాయిల్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనంలో మంత్రి తుమ్మల


పాల్గొన్న ఎమ్మెల్యేలు కూనంనేని, జారె, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి



*దమ్మపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త:*

ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు మహర్దశ పట్టనుందని తెలంగాణ రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనవారం దమ్మపేటమండలం లింగాలపల్లి లో ఆయిల్ ఫామ్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనంలోముఖ్య అతిధిగా మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆనాడు పూజ్యులు ఎన్టీఆర్ చేతుల మీదుగా నాటిన పామాయిల్ మొక్కతో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు శ్రీకారం చుట్టామన్నారు.











31 జిల్లాల్లో ఆయిల్‌ఫామ్ సాగుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఏ ప్రభుత్వంలో ఉన్నా ఆయిల్ ఫామ్‌సాగు విస్తరణకు, రైతు సంక్షేమానికి కృషి చేశానన్నారు. అప్పారావుపేటపామాయిల్ ఫ్యాక్టరీ ఓ.ఈ.ఆర్ ఆధారంగానే పామాయిల్ గెలలు ధర నిర్ణయంజరుగుతుందని తెలిపారు. 15 వేలు ఎకరాలు పైగా ఆయిల్ ఫామ్ ఉన్నచోటపామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తామన్నారు. నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ అత్యాధునిక టెక్నాలజీతో నిర్మాణం జరిగిందని త్వరలోనే సీఎంరేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేస్తామని మంత్రితుమ్మల తెలిపారు. ఆయిల్ ఫామ్ లో అంతర పంటల సాగుతో రైతులకు అదనపు లాభాలుఉంటాయని కోకో, జాజి, వక్క ఆయిల్ ఫామ్ సాగుకు అవకాశాలు ఉన్నాయని మంత్రితుమ్మల పేర్కొన్నారు. లక్షన్నర కోట్ల రూపాయలు విలువ చేసే వంట నూనెలు దిగుమతి చేసుకుంటున్నాం. పామాయిల్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారాకార్బన్ క్రెడిట్ పథకంలో నిధులు అందే విధంగా డిమాండ్ చేస్తామనితెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కోసం అన్ని మండలాల్లో రైతుసమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. పామాయిల్ గెలలు ధర టన్ను 25వేలుమద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలనీ కోరారు. సీఎం రేవంత్ రెడ్డిపాలనలో రైతు సంక్షేమం కోసం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఏడాదికిరెండు లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ టార్గెట్ గా ప్రభుత్వంపామాయిల్ సాగును ప్రోత్సహిస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. అప్ ౖటెప్‌మొక్కలు వస్తే వాటి స్థానం లో వెంటనే గుర్తించి నాణ్యమైన మొక్కలు అందేలాచర్యలు తీసుకుంటామని అందుకు ఇప్పటికే నర్సరీ స్థాయిలో ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం ఆయిల్ ఫామ్ రైతులు మంత్రితుమ్మల నాగేశ్వరరావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్‌చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, ఎమ్మెల్యే లు కూనంనేని సాంబశివరావు, స్థానికఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆయిల్ ఫామ్ రైతు అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుతదితరులు ప్రసంగించగా ఆయిల్‌ఫెడ్ అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఊసరవల్లి రాజకీయ నాయకులను నమ్మవద్దు




*దమ్మపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త:*

గెలిచిన తర్వాత ఎవరు ఏ పార్టీలో ఉంటారో కూడా తెలవదని ఇలాంటి ఊసరవెల్లిలాగా పార్టీలు మారే పాలక పార్టీలకు, నాయకులకు బుద్ధి చెప్పాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం కోరారు. శనివారంమండలంలోని లింగాలపల్లి గ్రామంలో ఊకే అప్పారావు అధ్యక్షతన జరిగిన సభలోముద్దా బిక్షం మాట్లాడుతూ రాష్ట్రంలో జరగబోతున్న స్థానిక సంస్థఎన్నికల్లో మరొకసారి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రాష్ట్ర ప్రజలనుమోసం చేయటానికి ముందుకు వస్తున్నాయని గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నబి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ పేరుతోటి రాష్ట్ర ప్రజలను మోసంచేసిందనిప్రజలకు ఇస్తాను అన్న అనేక వాగ్దానాలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. అదే విధంగా రెండు సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రకటించిన 6 గ్యారంటీలలో ఏ ఒక్కటేఅమలు చేయకుండా ప్రజలను మోసంచేసిందని అన్నారు. గిరిజనులు గిరిజనేతర పేదలుసాగుచేసుకున్న పోడు భూములకు పట్టాలిస్తామని ఇవ్వకపోగా అటవీ అధికారుల చేతఖాతా,పూత మీద ఉన్న పంటలను ధ్వంసం చేస్తున్నా ఏ ఒక్క మంత్రి గాని,ఎమ్మెల్యేలు గానీ మాట్లాడక పోవడం వీరికి ప్రజల పైన ఎలాంటి ప్రేమ ఉందోప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ టీఆర్ఎస్,బిజెపి పార్టీల విధానాలన్నీ ఒకటేనని మరల ప్రజలను మోసం చేసి అధికారంలోకిరావడం కోసం ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ పడుతున్నారని అన్నారు.నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గోకనపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, కురసం ముత్యాలరావు,కాకా రమేష్, చాప ముత్యాలరావు పండూరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల్లో ఆర్థిక భరోసాకు పథకాల అమలు

*నడిగూడెం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:*

మైనార్టీల్లో ఆర్థిక భరోసా నింపేందుకు గాను ప్రభుత్వము రెండు కొత్త పథకాలను ప్రవేశపెట్టింది. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన, రేవంత్ అన్న కా సహారా మిస్కినో కేలియో పథకాలకు ప్రభుత్వము శ్రీకారం చుట్టి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పథకంలో ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు పార్టీ మతాలకు చెందిన మహిళలకు ప్రభుత్వము 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ ఆర్థిక సహాయంతో చిరు వ్యాపారాలు ప్రారంభించి స్వయం ఉపాధి పొందవచ్చు. ఐదవ తరగతి పూర్తిచేసిన వారు, గతంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి ఆర్థిక సహాయం పొందని వారు ఇందిరమ్మ మైనార్టీ మహిళా యువజన పథకానికి అర్హులు. రేవంత్ అన్న కా సహారా మిస్ యు కేలియో పథకంలో భాగంగా ఫకీర్, దూదేకులు, పేద బలహీన వర్గాలకు చెందిన ముస్లింలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారు.

మోపెడులు, బైకులు, ఈ బైకులు ఈ పథకం కింద మంజూరు చేస్తారు. ఈ ద్విచక్ర వాహనాలతో స్వయం ఉపాధి వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావచ్చు. ఈ పథకాలకు ఈనెల 6లోపు దరఖాస్తులు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు పేర్కొన్నారు. 21 నుండి 25 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే ఆర్థిక సహాయం అందజేస్తారు. దరఖాసుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, అడ్రసు పూర్తి వివరాలను దరఖాస్తుపై రాసి ఈనెల 6లోపు తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

# కొనసాగుతున్న కోట మైసమ్మ జాతర





**కారేపల్లి అక్టోబర్ 4(ప్రభాతవార్త):** దసరా సందర్భంగా సింగరేణి మండలం ఉసిరికాయల పల్లిలో కొలువై ఉన్న కోట మైసమ్మ తల్లి దేవాలయం వద్దప్రారంభమైన జాతర, మూడవ రోజు శనివారం ఘనంగా కొనసాగింది జాతరకు భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూ కట్టారు. జాతరకు వచ్చే భక్తులకు సాయంకాలం కురిసిన వర్షం కొంత ఇబ్బందికరంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి ప్రతి ఏటా ఈ జాతరకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి, కోట మైసమ్మ తల్లిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గురు శుక్రవారాల్లో వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వాహనాల పూజలకు ఈ దేవాలయం ప్రసిద్ధి చెందింది. రాత్రింబవళ్లు కొనసాగే ఈ జాతరలో వేలాది మంది భక్తులు ఇప్పటికే తమ వాహనాలకు పూజలు చేయించారు. జాతరకు వచ్చిన యువతీ యువకులు, పిల్లలు, జాతర అంతా కలియ తిరుగుతూ, రకరకాల దుకాణాలలో తమకు నచ్చిన బూరలు వంటి వాటిని కొనుగోలు చేస్తూ, సరదాగా బూరెలు ఊదుకుంటూ ,జాతరలో ఏర్పాటుచేసిన రంగులరాట్నాలపై కూర్చుని, సరదాగా తిరుగుతూ సంతోషంతో జాలీగా గడిపారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు మాట్లాడుతూ, జాతర ఇంకా రెండు రోజులు పాటు కొనసాగుతుందని, జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కాగా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐబి. తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్ ఐ బైరు గోపి లు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షి స్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం సన్నద్ధం



**కారేపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త :** ప్రస్తుతం జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కారేపల్లి మండలంలోని ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలతో పాటు 41 గ్రామపంచాయతీలు, 16 ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టుటకు సిపిఎం సన్నద్ధమైనదని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం పేర్కొన్నారు. శనివారం సిపిఎం కారేపల్లి మండల కమిటీ సమావేశం ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరుగగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలపై గ్రామం నుండి పై స్థాయి వరకు అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉన్నదని, అనేక పంచాయతీలలో ఆదర్శవంతమైన పాలన సిపిఎం ప్రజాప్రతినిధులు నీతిగా నిజాయితీగా అందించారని, అలాంటి అభ్యర్థులను ప్రజలు గెలిపించుకొని అభివృద్ధికి కృషి చేయాలని భూక్య వీరభద్రం పిలుపునిచ్చారు. గతంలోనూ ప్రజలు గెలిపించిన ఎంపీపీ, జడ్పిటిసి పదవులను కూడా మండల అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్టే ఈసారి కూడా గెలిపిస్తే కృషి చేస్తామని వీరభద్రం పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, డివిజన్ కమిటీ సభ్యురాలు కే ఉమావతి, మండల కమిటీ సభ్యు లు కేశగాని ఉపేందర్, వల్లపనేని మురళి, యనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు, జి వెంకన్న, తేజావత్ చందర్, దాసరి సైదులు, పండగ కొండయ్య, కల్తి రామచంద్రయ్య, కరపటి సీతారామయ్య, రాంజీ, అన్నారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## దామోదర్ రెడ్డికి నివాళులర్పించిన మేకల మల్లి బాబు యాదవ్



**కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** మాజీ మంత్రి,సీనియర్ శాసనసభ్యులు, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్నా రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ శనివారం ఘనం గా నివాళులర్పించారు. తుంగతుర్తి లో అంత్యక్రియలు జరుగుతున్న నేపథ్యంలో కామేపల్లి మండలం నుండి భారీగా వివి ధ వాహనాలతో అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లి దివంగత నేత ను కడసారి చూసి కన్నీటి పర్యంతమయ్యా రు. ఘనంగా అశ్రునివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దివంగత నేత ర్నారెడ్డి దామోదర్ రెడ్డి లేకపోవడం కాంగ్రెస్ పార్టీ కి, ముఖ్యంగా కామేపల్లి మండల ప్రజల కు, వ్యక్తిగతంగా తనకు తీవ్ర వేదన మిగి ల్చిందని, మా తోడబుట్టిన సోదరుడు విడిచిపెట్టి వెళ్ళినంతగా బాధాకరంగా ఉందని విచారంను వ్యక్తం చేశారు. కామే పల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రతి శ్వాస ఊపిరి రాంరెడ్డి కుటుంబానికి అంకితం అని, వారి నుండి చాలా నేర్చుకో వాల్సిన అవసరం ఉందని, వారి ధైర్యం తెగువ మంచితనం ప్రతి ఒక్కరికి ఆదర్శ మని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మ ద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయ ల వీరభద్రం, తోటకూరి శివయ్య, బానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరా వు, శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటే శ్వర్లు, నాగండ్ల జగ్గయ్య, చల్ల మల్లయ్య, దొడ్డ శ్రీను, భూక్య నాగేంద్రబాబు, రాంబా బు, పి. ప్రసాద్, నాగేంద్రబాబు, ప్రతాప్, జలగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ఆకస్మిక తనిఖీ



**కారేపల్లి: అక్టోబర్ 4 ప్రభాతవార్త** సింగరేణి మండల కేంద్రంలోని సింగరేణి 1 ,సింగరేణి 2 రేషన్ షాపులను ఖమ్మం జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ డిఎస్ఓ చందన్ కుమార్ ,సివిల్ సప్లై ఆర్ఐ వీరయ్య శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, స్టాకులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొంతమంది లబ్ధిదారులతో మాట్లాడి బియ్యం సక్రమంగా అందుతున్నాయా అని ఆరా తీశారు. రికార్డులు సక్రమంగా ఉన్నాయని, వర్షంలో సైతం బియ్యం ఇస్తున్న రేషన్ డీలర్లను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్డుదారులకు సరైన సమయంలో బియ్యం పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు షేక్ అబ్దుల్ మతిన్, బొందల జానయ్య పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

## కోలాహలంగా శోభాయాత్ర



**కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** కామేపల్లి ఎంపీ సెంటర్ లో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్స వాలు శనివారం పూర్ణాహుతితో ముగిశాయి. గత 11 రోజులుగా విశేష పూజలు అందుకున్న దుర్గాదేవి వివిధ దేవత రూపాల్లో భక్తు లకు దర్శనం ఇచ్చింది. ప్రతిరోజు భక్తుల విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించా రు. అదే విధంగా మండపాల్లో నిత్యం హో మాలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమా లు, భజనలు, మహాఅన్నదానకార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ వేద పండితుడు మహంకాళి రాజశేఖర్ శర్మ నేతృత్వంలో కార్యక్రమం వైభవో పేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మహంకాళి రామ నర్సయ్య గుప్త, వినయ్ కుమార్, పూజల రామకృష్ణ, నాగు బండి హను మంతరావు, తోటరాము, గాదె సత్యనారా యణ, జక్కుల మనోజ్, స్వర్ణ కుమార్, సా యి, సతీష్, మంజునాథ్, గోవర్ధన్, సుమంత్, నరేష్, రామకృష్ణ, సాగర్, సన్నీ, భవాని, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము, సొసై టీ కార్యదర్శి గాదె నాగయ్య, ఎర్ర తిరుపతిరావు, కేశ గాని శ్రీనివాస్ గౌడ్, మోసం యుగంధర్, మాలాధారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు ఇటీవల డాక్టరేట్ పొందిన పూజల శివకృష్ణను ఘనంగా సన్మానిం చారు.

## దామోదర్ రెడ్డి అంత్యక్రియలకు భారీగా తరలి వెళ్లిన జనం

**కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** పాత లింగాల గ్రా మానికి చెందిన మాజీ మంత్రి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు శనివా రం తుంగతుర్తిలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య జరిగాయి. కామేపల్లి మండలానికి చెంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, అనుబంధ సంఘాల బాధ్యులు, మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నా యకులు, పాత లింగాల వాసులు వివిధ వాహనాల్లో తరలివెళ్లి అభిమాన నేత అంత్యక్రియల్లో పాల్గొన్నారు. దామన్న పార్థివ దేహాన్ని కడసారి చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. దామోదర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. దామన్న అంత్యక్రియల్లో ఎమ్మె ల్యే కోరం కనకయ్య, ఎంపీ పోరిక బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, క గింజల నరసింహారెడ్డి, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మ య్య, దమ్మాలపా టి సత్యనారాయణ, తోటకూరి శివయ్య, అంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాస రావు, బట్టు శంకర్, మంచాల వెంకన్న, అజ్మీర కుమార్, పుచ్చకాయల బాబు, పుచ్చకాయల ఉదయ్, సిపిఐ నాయకులు పుచ్చకాయల కోటయ్య, పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు అండగా నిలబడడం అభినందనీయం దిండిగాల రాజేందర్



**కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాత వార్త:** తిరుమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరు పేద విద్యార్థులకు ల్యాప్ టాప్ లు అందజేసి అండగా నిలబడడం అభినందనీయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దిండిగాల రాజేందర్ అన్నారు. కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన తిరుమల ఫౌండేషన్ అధినేత చల్లా తిరుమల్ రావు తన సంస్థ తరఫున ఇల్లందు పట్టణానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని బత్తుల సాధ్విక కు రాజేందర్ చేతుల మీదుగా లాప్టాప్ ను శనివారం అందజేశారు. అనంతరం ముచ్చర్లకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి రేగళ్ల సందీప్ కు కూడా లాప్టాప్ ను అందజేశారు. పేద విద్యార్థులకు చేయూతను అందించడం పట్ల ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధి నేత చల్లా తిరుమలరా వు, ప్రతినిధులు నాగరాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి లోకి వరద నీరు



**కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాత వార్త:** కామేపల్లి మండలం గరిడేపల్లి రైల్వే అండ ర్ బ్రిడ్జి లోకి వరద నీరు భారీగా వచ్చి చేరిం ది. శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కుండపోతగా భారీ వర్షం కురి సింది. దీంతో వరద నీరు భారీగా వచ్చి అండర్ బ్రిడ్జి లోకి చేరింది. ఈ నేపథ్యంలో గరి డేపల్లికి రాకపోకలు నిలిచిపోయాయి. మళ్లింపు మార్గంలో గ్రామస్తులు, రైతులు, వాహనదారులు ప్రయాణాలు సాగాయి. భారీ వర్షం కురిసిన ప్రతిసారి ఇక్కడ ఇదే పరిస్థితి నెలకొంటుంది.

## గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్ల జీతాలు చెల్లించాలి

**- సబ్ కలెక్టర్‌కు ఏఐటీయూసీ వినతి.**

**- ఐదు నెలలైనా జీతాలు చెల్లించకపోతే ఎలా .. ?**

**- ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు.**



**కల్లూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త:**

పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్ల జీతాలను చెల్లించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో శనివారం కల్లూరు సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు మాట్లాడుతూ గత ఐదు నెలల నుండి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోతే వారి కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలో చెప్పాలని ఆయా ప్రశ్నించారు. కల్లూరు మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు లేనందున బడ్జెట్ వచ్చినా కానీ ఇంతవరకు పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వలేదన్నారు. ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన అభిప్రాయపడ్డారు.కల్లూరుమండల పరిధిలోని పేరువంచ, ముగ్గు వెంకటాపురం, కొర్లగూడెం, చిన్న కోరుకొండి, తెలగ వరం, మర్లపాడు లక్ష్మీపురం ,లింగాల, ఎర్రబోయినపల్లి తదితర గ్రామపంచాయతీలకు తక్షణమే స్పెషల్ ఆఫీసర్లను నియమించి కార్మికులకు రావాల్సిన మూడు నెలల వేతనాలని చెల్లించాలన్నారు. కల్లూరు మున్సిపాలిటీ ఏర్పడి ఐదు నెలలు కావస్తున్న ఇంతవరకు కార్మికులకు జీతాలు చెల్లించలేదన్నారు. వాస్తవానికి కల్లూరు మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసిన రోజునే గ్రామపంచాయతీ నుండి కార్మికులను మున్సిపాలిటీలోకి సరెండర్ , పన్నులు కూడా మున్సిపాలిటీ గానే వసూలు చేశారని కానీ కార్మికుల జీతాలు మాత్రం చెల్లించకపోవడం ఏమిటని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. వెంటనే కల్లూరు మున్సిపాలిటీ కార్మికులకు రావలసిన ఐదు నెలల జీతాన్ని చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కు విన్నవించారు. హిందువుల పెద్ద పండుగ అయిన దసరా పండుగకు జీతాలు ఇవ్వలేదని త్వరలో వచ్చే దీపావళి పండుగ కైనా జీతాలు వేయాలని ఆయన ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా నాయకులు దామాల దయాకర్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మాగంటి రాజశేఖర్, జానుపాటి మల్లేష్, బానోతు రమేష్ మున్సిపల్ యూనియన్ నాయకులు కృష్ణమూర్తి, ఎస్.డి వజీర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**కల్లూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త:**



కల్లూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బతుకమ్మ, దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆఖరి రోజు శనివారం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఎంపర్తి కిరణ్ (సన్ రైజ్ రైస్ ఇండస్ట్రీస్) ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలువాది నగేష్,మండల అధ్యక్షులు అనుమెలు శ్రీను, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పసుమర్తి రామకృష్ణారావు, కల్లూరు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## కత్తి సీతమ్మకు నివాళులర్పించిన పసుమర్తి

**కల్లూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త**



కల్లూరు మండలం బత్తులపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తి కృష్ణారెడ్డి మాతృమూర్తి కత్తి సీతమ్మ మరణించిన విషయం తెలుసుకొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు శనివారం బత్తులపల్లి గ్రామంలోని వారి నివాసం వద్ద వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం బత్తులపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## అంబులెన్స్‌లకు ఆయుధపూజ

**పెనుబల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, గర్భిణీ లకు పిలిస్తే పలికి ప్రాణాపాయ సమయంలో కాపాడే అంబులెన్స్ వాహనాలకు విజయ దశమి పండుగ సందర్భంగా పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని 108, ఇతర అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, టెక్నీషియన్లు అంబులెన్సు వాహనాలకు ఆయుధ పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ ఆయుధ పూజను ప్రారంభించి 108, 104, వాహనాల టెక్నీషియన్స్, డ్రైవర్లకు, సిబ్బందికి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ స్రవంతి, కుటుంబరావు, షేక్ పాషా, రామకృష్ణ, సైదా, బన్నే రమేష్, జెజ్జరపు రమేష్, మహేందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం

**గుండాల, అక్టోబరు 4 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో రామాలయ సమీపంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. వేకువ జామున దేవాలయం, యాగశాలకు మంగళ వాయిద్యాలతో తోరణాలు కట్టారు. పూజారులు కేతముక్కల పవన్ కుమార్ శర్మ, శ్రీరంగం సనత్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రశస్య, దీక్ష ధారణ, ఋత్విక్ వరుణ, యాగశాల ప్రవేశం, అఖండదీపా స్థాపన, బింబ గ్రహణము, వాస్తు పూజ, వాస్తు హోమం, పర్యజ్ఞ కారణము, మృచ్చ సంగ్రహణము, ఇత్యాది కార్యక్రమములు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అమ్మవారిపై జలాభిషేకం నిర్వహించారు. ఆదివారం హోమం, పూజా కార్యక్రమాలు సోమవారం విగ్రహ ప్రతిష్ట శిఖరతిష్ట కార్యక్రమాలు ఉంటాయని పూజారులు తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పోలు కనకయ్య రాజేశ్వరి, పోలు రమేష్ రేణుక, రిత్విక, నాగ రోహిత్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## పలు కుటుంబాల్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఐడిసి చైర్మన్

**సత్తుపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంతోపాటు పలు గ్రామాల్లో ఇటీవల కాలంలో మరణించిన వారి సమాచారం కార్యకర్తల ద్వారా తెలుసుకొని కుటుంబాల నురాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు శనివారం పరామర్శించి ఆర్థికసహాయం అందించారు. సత్తుపల్లి పట్టణంలోని గుడిమళ్ళ లక్ష్మీనారాయణ మరణించగా ఆయన స్వగృహానికి వెళ్లిచిత్రపటానికి చైర్మన్ మువ్వ విజయ్బాబు పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని సిద్ధారం గ్రామంలో అక్కినేని వెంకటేశ్వరరావు మాతృమూర్తి అక్కినేని నాగ శిరోమణి ఇటీవల మరణించగా స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఇదే గ్రామానికి చెందిన నల్లంటిబసవయ్య ఇటీవల మరణించగా ఆయన స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసిచైర్మన్ నివాళులర్పించి వారి కుటుంబీకుల ను పరామర్శించారు. అలాగే ఏంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన పంతంగి సుబ్బారావు ఇటీవల మరణించిన ఆయన స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబీకులను చైర్మన్ మువ్వ విజయ్ బాబు పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు.

## కాటంనేని వారి రిసెప్షన్ వేడుకకు హాజరైన పసుమర్తి

**కల్లూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త:**



కల్లూరు పట్టణంలోని డీ.ఎన్.పీ ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన కాటంనేని వారి రిసెప్షన్ వేడుకలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు పాల్గొని నూతన వధూవరులు రాకేష్ అండ్ శ్రావణి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉబ్బన రాంబాబు, మేకల సాంబశివరావు, బోబోలు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయానికి రూ.25 వేలు విరాళం

**పెనుబల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:** పెనుబల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి దాతలు రూ. 25116/ విరాళంగా అందించారు. పెనుబల్లి గ్రామానికి చెందిన బొర్రా నాగేశ్వరావు, వెంకటలక్ష్మి అల్లుడు, కుమార్తె, ఇరువూరి రాఘవేంద్ర, సాయి నవ్య శ్రీ దంపతులు ఆలయంలో భోజనం చేసేందుకు అవసరమైన టేబుల్స్ కోసం రూ. 25116/ విరాళంగా ఆలయ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# అభ్యర్థులను ప్రకటించడంతో సంబరాలు చేసుకుంటున్న మంగాపురం తండ కాంగ్రెస్ శ్రేణులు

*నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:*
ప్రతీ పంచాయతీ లో కాంగ్రెస్ జెండా ఎగరాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో భారీ మోజార్టీతో కాంగ్రెస్ ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. నాయకుల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటీకీ కాంగ్రెస్ విజయం ఒక్కటే ఏజెండా కావాలని అన్నారు. ఇందిరమ్మ



ఇళ్లు, సన్నబియ్యం తదితర పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఆయన చెప్పారు. అన్ని విధాలు గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో అన్ని గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగాపురంతండాలో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థిగా భూక్యా గోబ్రియా, ఎంపీటీసీ అభ్యర్థిగా తేజావత్ విజయలను కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా అమోదించారు. ఈ కార్యక్రమంలో రాజారాంపేట సోసైటీ చైర్మన్ ధీరావత్ బాలాజీ, కాంగ్రెస్ నాయకులు కోటేశ్వరరావు, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, భూక్యా రాజా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.




## నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి:అడిషనల్ కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ

*నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:*



నామినేషన్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ ఆదేశించారు. శనివారం నేలకొండపల్లి మండల పరిషత్, ఎంపీఓ, ఐకేపీ, యంఈవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆమె సందర్శించి పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ కు తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి అధికారులతో ఆమె చర్చించారు. ఎలాంటి అటంకాలు లేకుండా నామినేషన్ ప్రక్రియ జరగాలని ఆమె ఆదేశించారు. అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కు సంబంధించిన నామినేషన్ల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్యా, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చందబోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

*కూసుమంచి, అక్టోబర్ 4 (ప్రభాతవార్త)*
ఇటీవల కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో మిషన్ భగీరథలో అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న చందనబోయిన గాంధీ, సంబంధిత యాజమాన్యం సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వలన కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి ఆత్మహత్య చేసుకోవడం జరిగినది. శనివారం బీజేపీ జిల్లానాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు గాంధీ కుటుంబాన్ని కూసుమంచి భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతితో కలిసి పార్టీ నాయకులు పరామర్శించడం జరిగినది. ఈ సందర్భంగా గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ ఆత్మహత్య కేవలం మిషన్ భగీరథ యాజమాన్యం సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వలన వారి కుటుంబం అప్పుల ఊబిలో కూరకపోయి ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడటం వల్లన ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ భగవంతుడు కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. చందనబోయిన గాంధీ కుటుంబానికి ప్రభుత్వం సంబధిత యాజమాన్యం ద్వారా ఐదు లక్షల రూపాయల పరిహారం ఇప్పించడంతో పాటు ప్రభుత్వం కూడా ఐదు లక్షల రూపాయల పరిహారంను కుటుంబానికి అందివ్వాలని, అదేవిధంగా కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వవలసిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఇంటికి పెద్దదిక్కు కోల్పోయి రోడ్డున పడిన కుటుంబాన్ని ప్రభుత్వము త్వరగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇట్టి విషయంపై అవసరమైతే కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ ని కలిసి పరిహారం, కుటుంబ



సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం త్వరగా ఇప్పించవలసిందిగా కోరుతామని తెలిపారు. గాంధీ కుటుంబాన్ని పరామర్శించిన వాటిలో పార్టీ జిల్లా సీనియర్ నాయకులు హటియా నాయక్, బెల్లం మురళీ, దాసరి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, పొన్నం ఉపేందర్ నాయుడు, కోరట్ల వీరన్న, మహేంద్ర నాయక్, మంద చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకట్ రెడ్డి, మట్టే రాములు, దామళ్లా ప్రభాకర్, శంకర్ నాయక్, కోడి వెంకన్న, కోడి భద్రయ్యా, బానోత్ కృష్ణ, శ్రీ క్రిష్ణ, గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర.





*.కూసుమంచి, అక్టోబర్ 4 (ప్రభాతవార్త) :*
కూసుమంచి గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గౌడ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలుగా అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారిని మహిళల కోలాటం, డాన్సుల నడుమ అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు ప్రదీప్, శరత్, మంద నాగులు, మంద నాగేశ్వరరావు, అర్వపల్లి నాగేంద్ర ప్రసాద్, నాగమణి, మంద రాంబాబు, మంద చంద్రశేఖర్, మంద ప్రసాద్, అర్వపల్లి సాయి, ఉదయ్, గని, మంద నరేష్, మల్లేష్, ఉపేందర్, మంద పెద్ద వెంకన్న, మంద చిన్నవెంకన్న, తాళ్లపెల్లి ఉపేందర్, భాను గౌడ్, మంద మధు, మోహన్ రావు, జానకిరామ్, అర్వపల్లి ఉపేందర్, వేదాన్సు, పూజ శ్రీ, జయ శ్రీ, అర్వపల్లి శీను, ఉపేందర్, గౌడ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు పకిడిబందీగా నిర్వహించాలి.

### .. లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ శ్రీ

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 04 (ప్రభాత వార్త)*
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయడంతో తిరుమలాయపాలెం మండలంలో పకడిబందీగా ఎన్నికల నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ తో మాట్లాడుతూ. ఈనెల 23న జరగనున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు




పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని నామినేషన్ ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చేపట్టాలని జడ్పిటిసి ఎంపిటిసి స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు వస్తే వాళ్లకు అన్ని విధాలుగా సహకరించాలని పత్రాల్లో పొందుపరిచే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి తప్పిదాలు ఉంటే ప్రత్యేక అధికారితో పరిశీలించి సరిచేసుకొని నామినేషన్ దాఖలు చేసేందుకు సహకరించాలని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె తెలిపారు. ఎన్నికల నిర్వహణలో మండల స్థాయి అధికారులంతా భాగస్వాములు చేస్తూ ఎలాంటి చిన్న పొరపాటు జరగకుండా ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.కె సిలార్ సాహెబ్, సూపర్నెంట్ శారద, సీనియర్ అసిస్టెంట్ మీరా, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల సేవామండలి " గా పేరు మార్చాలి

### ఆధ్యాత్మిక గురూజీ రాధా మనోహర్ దాస్

*యాదగిరిగుట్ట , అక్టోబర్ 4 : ప్రభాతవా*
దేవాలయాల పరిపాలన నిమిత్తం నియమించే " ధర్మకర్తల మండలి " పేరును ఇకనుంచి " ధర్మక ర్తల సేవా మండలి " గా పేరు మార్చాలని ప్రము ఖ ఆధ్యాత్మిక గురూజీ రాధా మనోహర్ దాస్ ప్రభుత్వానికి సూచించారు. శనివారం యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీ ృ నరసింహ స్వామిని దర్శించుకున్న అనంతరం ...కొండ దిగువన ఉన్న లోటస్ టెంపుల్ ను సందర్శించారు. మనో హర్ దాస్ మీడియాతో మాట్లాడుతూ .. ధర్మ కర్తల పదవి తమ పార్టీ అధ్యక్ష కార్యదర్శు లకు కట్టబెడుతుంటారని.. ఈ పదవి దర్పానికి సంబంధించింది కాదని, సేవకు సంబంధించిందని గుర్తు చేశారు. ఏ సందర్భంగా లోనైనా ధర్మకర్తల్లో బాసిజం ఉండరాదన్నారు. గుడులలో భక్తుల పట్ల మర్యాదగా, సంస్కారవంతంగా వ్యవ హరించాలని కూడా సూచించారు. పిల్లలు, యు వత చెడిపోవడానికి వారి వారి తల్లిదండ్రుల పెం పకమే బాధ్యత అవుతుందన్నారు. భవిష్య త్తులో హిందూయిజం భద్రంగా ఉంటుందని , ఏలాంటి డోకా లేదని..అయితే ఇతరులతో ఘర్షణ ఎప్పుడూఉండేదేనన్నారు. దేవుడు ఒక్కడే రూపా లు వేరుగా ఉంటాయన్నారు.లోటస్ టెంపుల్ లో పూర్ణకుంభ స్వాగతం : యాదగిరిగుట్ట పట్టణంలో లోటస్ టెంపుల్ గా ప్రసిద్ధిగాంచిన శ్రీ మణి ద్వీపేశ్వరీ ఆలయ అర్చకులు ఆధ్యాత్మిక గురూజీ రాధా మనోహర్ దాస్ కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ నిర్వహణ బాధ్యతలు చూస్తున్న బెజుగం వెంకట్ నర్సయ్య గుప్తా, బెజుగం శివకుమార్, ఉప్పల రమేష్, ఇమ్మడి శ్రీనివాస్, బచ్చు చండీశ్వేర్ ఆయనకు పూలమాలవేసి శాలువాతో సన్మానిం చారు. తాను వాసవి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయాలను అనేక ప్రాంతాలలో చూశా నని, ఎంతో అద్భుతంగా యాదగిరిగుట్టలో మాత్రమే చూస్తున్నానన్నారు. 12 సంవత్సరాల క్రితం కోట్లాది రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణానికి పాటుపడిన అమ్మ వారి భక్తులకు , నిర్వాహకులకు.అభినందనలు తెలిపారు , లోటస్ టెంపుల్ సృష్టికర్త పులివెల్ల బాలరాజు ను గుర్తుచేస్తూ గొప్పవాడుగా ప్రశంసించారు. శాశ్వత గౌరవ అధ్యక్షులు పొద్దటూరి నర్సింహా రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పొద్దటూరి రాజేశ్వర్ రావు సారథ్యంలో నవంబర్ 12 ,13, 14 వ తేదీల్లో జరిగే ఆలయ వార్షికోత్సవాలలో పాల్గొనా





# గ్రామాల్లో ప్రారంభమైన ఎన్నికల వేడి!

**పాత రిజర్వేషన్లపైనే ఆశావాహుల ఆశలు!!**

**హస్తంతో దోస్తీకి సిపిఐ ప్రతిపాదనలు!!**

**గులాబీ పార్టీతో జతకట్టేందుకు సిద్ధమైన సిపిఎం**

**తెదేపా లేకున్నా సామాజిక వర్గం అండ హస్తానికే**

**పొత్తుల ఎత్తుగడలతో రాజకీయ నాయకుల బిజీ..**

**హస్తం నాయకులకు స్థానిక గెలుపే లక్ష్యం ఫిక్స్**

మధిర, ప్రభాతవార్త

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేస్తూ ఎన్నికల తేదీలకు షెడ్యూల్ ప్రకటించే ప్రక్రియను పూర్తి చేయించడంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో పాటు గెజెట్టును చేయడంతో ఆ మేరకు ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచుల స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. దీంతో రాజకీయ భవిష్యత్తును అంచనా వేసుకొని ఊహల్లో కొనసాగుతూ వచ్చిన ఆశావాహులకు నిరాశే మిగిలింది. ప్రధానంగా ఈ ప్రభావం అధికార పార్టీ కాంగ్రెస్ శ్రేణులకు గ్రామస్థాయి నాయకత్వానికి ఆశనిపాతంగా మారిందని చెప్పవచ్చు. కాగా ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ పై సంసిద్ధత వ్యక్తం చేసినప్పటికీ ఈ అంశాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు కావడం తో దానిగుణంగా విచారణ చేసిన హైకోర్టు బెంచ్ ఈనెల 8కి మరో మారు విచారణకు వాయిదా వేయడం తెలిసింది. రాజ్యాంగం లో పొందుపరిచిన విధంగా రిజర్వేషన్ల ప్రక్రియ 50శాతంకు మించరాదన్న ప్రధాన అంశంతో ముడిపడి విచారణ జరగనున్న నేపథ్యంలో తప్పనిసరిగా 42 శాతం రిజర్వేషన్ పై ప్రతికూల తీర్పు వెలబడుతుందన్న ఆశలు ఆశవాహులకు జీవంపోసేలా కొనసాగుతున్నాయి. ఈ అంశంపై హైకోర్టు ఇచ్చే తుది తీర్పు పాత రిజర్వేషన్ల కు అనుకూలంగా మారితే తమకు ప్రయోజనం చేకూరుతుందన్న ఆశలు ఆశావాహులు ఉండడం గమనార్హం.

### అభ్యర్థుల ఎంపికపై మల్లగుల్లాలు

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ మేరకు ఈ నెల 9 నుండి తొలివిడత ప్రక్రియ ప్రారంభం కానుండడంతో గ్రామాల్లో అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీలు మల్ల గుల్లాలు పడుతున్నాయి. గ్రామాల్లో ఊహించని విధంగా రిజర్వేషన్లు రావడంతో అభ్యర్థుల ఎంపిక అనేది కష్టంగా మారింది. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలలో అభ్యర్థుల ఎంపిక లో ప్రధానంగా ఆర్థిక పరిస్థితులు రాజకీయ నేపథ్యం ప్రాధాన్యత అంశాలుగా మారాయి. తప్పని పరిస్థితుల్లో ఎంపిక చేసే అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత ఆయా పార్టీలపై ఉండనుండడంతో అంతంత మాత్రపు ఆర్థిక స్తోమత కలిగిన నాయకులు తమ గెలుపు కోసం కాకుండా వేరొకరి కోసం అప్పుల పాలయ్యే విధంగా మారిన ప్రస్తుత ఎన్నికల భారం మోయలేని పరిస్థితి.

### హస్తంతో జతకట్టేందుకు సిద్ధమైన సిపిఐ

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో మిత్రపక్షంగా కొనసాగుతున్న సిపిఐ పార్టీ ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీతో జతకట్టేందుకు సిద్ధమైంది. మధిర నియోజకవర్గంలో ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో ఆ పార్టీ జిల్లా నాయకత్వం ప్రతిపాదనలను చేయడం జరిగింది. దానికి ఆయన నుండి సానుకూల సంకేతం అందడం జరిగిందని సమాచారం. 1 ఎంపీపీ ఒక జడ్పిటిసి ప్రతి మండలంలో 2 నుండి 3 గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు తమకు అవకాశం కల్పించాలని ప్రాథమికంగా సిపిఐ కోరినట్లు తెలిసింది. వీటిలో బోనకల్ మండలం ఎంపీపీ, చింతకాని మండలం జడ్పిటిసి స్థానాలు ప్రధానంగా ఉన్నాయి.

### గులాబీ పార్టీతో కలిసి పోటీకి సిపిఎం అడుగులు

వామపక్ష పార్టీలకు కంచుకోటలుగా ఉన్న బోనకల్ చింతకాని ముదిగొండ మండలాల్లో పూర్తి స్థాయిలో , అదే క్రమంలో మధిర, ఎర్రుపాలెం మండలాల పరిధిలో తమ సత్తాను చాటుకునేందుకు సిపిఎం పార్టీ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ అందించే స్నేహ హస్తం కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజ్‌తో సిపిఎం పార్టీ నాయకత్వం ప్రాథమికంగా చేపట్టిన చర్చలు సానుకూలంగా ముగిసాయని తెలిసింది. అధికార కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గం లో గట్టి పోటీని ఇచ్చేందుకు గులాబీ పార్టీ పావులు కలుపుతుండగా, బలమైన ఓటు బ్యాంకు కలిగిన సిపిఎం పార్టీ తోడవడం ఆ పార్టీల అంచనాలకు బలం చేకూర్చేదిగా మారనున్నదని చెప్పవచ్చు.

కాగా రెండు వామపక్ష పార్టీలు రాష్ట్రస్థాయి నాయకత్వాల నిర్ణయం మేరకు జిల్లా స్థాయిలో నియోజకవర్గస్థాయిలో పొత్తులకు యోచిస్తున్నట్లు సమాచారం . సిపిఐ పార్టీ సిపిఎం పార్టీతో కలిసి కాంగ్రెస్తో ఎన్నికల బరిలో దిగాలని అనుకుంటున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఇప్పటికే ప్రకటించగా, సిపిఎం పార్టీ నాయకత్వం ఇప్పటివరకు ఎటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయకపోవడం గమనార్హం.

### తెదేపా లేకున్నా సామాజిక వర్గం అండపై హస్తం దృష్టి

రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో మిత్రపక్షంగా కొనసాగుతూ వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో హస్తంకు దూరంగా ఉండన్నుడడం అనేది అనివార్యంగా మారనుంది. అయినప్పటికీ ఆ పార్టీకి బలమైన కమ్మ సామాజిక వర్గం ప్రస్తుతం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకుగా మారడంతో పరోక్షంగా ఆ పార్టీ బలం కాంగ్రెస్కు తోడు కానున్నదని అంచనా.

### అభ్యర్థుల ఎంపిక గెలుపు బాధ్యతలపై భట్టి దిశానిర్దేశనం

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కు ముందు నుండే భద్ర నియోజకవర్గంలో ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు గెలుపు బాధ్యత పార్టీ నాయకులకు డిప్యూటీ సీఎం అప్పగించిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు పార్టీ కోసం పని చేసిన గ్రామస్థాయి నాయకులకు రిజర్వేషన్ల ప్రక్రియలో అవకాశం లభించకపోవడంతో నాయకుల్లో కొంత నైరాశ్య నెలకొన్నదనేది సుస్పష్టం.

దీనికి తోడు కొత్తగా పార్టీలోకి చేరిన వారి ఆధిపత్యం ఆర్థిక సామాజిక ప్రభావాలు పాత నాయకులకు ఇబ్బందికరంగా మారడం తెలిసిందే. అయితే ప్రతి గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయి ఆ గ్రామంలో ఏ నాయకులు పార్టీ కోసం ప్రజల కోసం పనిచేస్తున్నారనేది తన మనసులో ఉన్నదని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానంటూ ఇటీవల డిప్యూటీ సీఎం పార్టీ శ్రేణులకు భరోసా కల్పించడం కొంత టానిక్ లా పనిచేస్తున్నదని చెప్పవచ్చు. పదేళ్ల శ్రమకుతోడు ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు భారం మోయాల్సి రావడంతో వీరికి ఎన్నికల ఫలితాలే వీరి ఎదుగుదలకు టార్గెట్ గా మారడం జరిగిందనేది చెప్పకనే చెప్పవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు అధికార పార్టీకి కొంతమేర సానుకూల పరిస్థితులకు అవకాశం కల్పించేదిగా సహజంగానే ఉండడం జరుగుతున్న క్రమంలో ఈవిడత జరిగే ఎన్నికలు కూడా అదే రీతిలో విజయ అవకాశాలను అందిస్తాయన్న ఆశలు కాంగ్రెస్ శ్రేణులలో ఉండడం కనిపిస్తోంది.

# ఎన్నికల విధులు కట్టుదిట్టం..

**నియమావళి అమలులో రాజీ లేదు :**

**అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**నామినేషన్ స్వీకరణకు మండలాల్లో పకడ్బందీ ఏర్పాట్లు !!**

**పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పైన స్పష్టత !!**

**అక్రమ ర్యాలీలపై కఠిన చర్యలు**

ప్రభాతవార్త, ఖమ్మం, అక్టోబర్ – 4:

స్థానిక సంస్థల ఎన్నికల విధులను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా అమలు చేయాలని, ఎటువంటి నిరక్ష్యాన్లికి తావులేదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ స్పష్టం చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం సాయంత్రం ఆమె మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీలు,




సంబంధిత అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై వీసీ ద్వారా సమీక్షి ంచారు. డాక్టర్ శ్రీజ మాట్లాడుతూ !!"నామినేషన్ స్వీకరణకు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం కావాలి. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కౌంటర్లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలి. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎంపీడీఓలకు పూర్తి మద్దతు అందించాలి" అన్నారు. ప్రతి మండలంలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ఎన్నికల విధులపై అధికారులకు పటిష్ట శిక్షణ అందించాలన్నారు. అక్టోబర్ 6న మొదటి దశ ర్యాండమైజేషన్ అనంతరం డ్యూటీల కేటాయింపు జరుగుతుందని వివరించారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగం కల్పించనున్నట్లు తెలిపారు. "నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ర్యాలీలు, ప్రచారాలు నిషేధం. అభ్యర్థితో పాటు ముగ్గురికి మాత్రమే అనుమతి ఉంటుంది," అని స్పష్టం చేశారు. అక్రమ నగదు, మద్యం తరలింపులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, అదనపు డిఆర్డిఓ జయశ్రీ, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ పట్టుకున్న టేకులోడు టాక్టర్ ఎక్కడిది

**టేకుప్లాంటేషన్, లేక పట్టా భూమిలోధా**

సత్తుపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త



అక్రమంగా అనుమతులు లేకుండా టేకులోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్కనుపట్టుకున్న కలప పైఅటవీశాఖ అధికారులు పట్టుకొని మూడు రోజులైనా ఇంకా అది ఎక్కడది అనేది తేల్చలేదు. సత్తుపల్లి అటవీ రేంజి పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో రేంజ్ అధికారి స్నేహలత ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నైట్ పెట్రోలింగ్లో తన సిబ్బందితో చేదు యాపతో వెళుతున్న లోడ్ లారీని తనిఖీలో పట్టుకోవటం జరిగింది. లారీలో వెళుతున్న లోదు సేదు యాపఅన్నపురెడ్డిపల్లి వైపు నుంచి వస్తున్నట్టుగా అటవీశాఖ అధికారులు గుర్తించి నాప్పటికే, ట్రాక్టర్లో వస్తున్న టేక్ కలపఎక్కడది అన్నది ఇప్పటివరకు కూడా అధికారులుగుర్తించలేకపోయారు. అక్రమంగా తరలిస్తున్న వాహనాలు రెండిట్లో ఒక దానిలో తరలిపోయే కలపను గుర్తించినప్పటికీ, ట్రాక్టర్లో తీసుకు వెళుతున్న 20 కలప టేకు దిమ్మలుఅటవీ ప్లాంటేషన్, లేక రైతు పట్టా భూమిలోయ అనేది తేలాల్సి ఉంది. మిస్టరీగా ఉన్న కలప ట్రాక్టర్....మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో బుధవారం రాత్రి అటవీశాఖ అధికారులు పట్టుకున్న ఈ టేకు కలప అటవీశాఖ పరిధిలోదా లేక రైతు పట్టా భూముల్లోదా అనేది మూడు రోజులు అవుతున్నప్పటికీ అధికారులు తేల్చలేక పోయేటప్పటికిఇది మిస్టరీగా మారింది. రుద్రాక్ష పల్లి సెక్షన్ పరిధిలో సెక్షన్ ఆఫీసర్ తో పాటు దాదాపు పది మంది సిబ్బంది ఉన్న ఈ ప్రాంతంలో అక్రమంగా అడవి నుంచి తరలిపోతున్న కలపనునివారించక పోగా, పట్టుకున్న కల్పను ఎక్కడి నుంచి వచ్చింది అన్నది కూడా గుర్తించలేకపోయేటప్పటికి ఆ శాఖ తీరుపై గ్రామ ప్రజలు నుండి ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు ప్లాంటేషన్ లో ఉన్నటువంటి టేకుకలపని ఓ కార్పొరేషన్ కి చెందిన ఉద్యోగి సొంతంగా పనిముట్లు చేయించుకోవడానికి తరలిస్తున్నట్టుగాఆరోపణలొస్తున్నాయి. ఆ దిశగా అధికారులు ఆరా తీయాల్సిన అవసరం ఉందని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రేంజర్ వివరణ....పట్టుకున్న ట్రాక్టర్ టేకి కలప 20 దిమ్మెలుదమ్మపేట మండలం గోపాలపురం గ్రామానికి చెందిన రైతు భూముల్లో నరికి తరలిస్తున్నట్టుగా తెలిసిందని, అట్టి ప్రదేశం వద్దకు సిబ్బందిని పంపించి ఆరా తీస్తున్నట్లు రేంజ్ అధికారి స్నేహలత శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. లారీపై చేదు వేప తరలిస్తున్న కలప అన్నపరెడ్డి పెల్లి పరిధిలో నీ రైతు భూముల్లో దిగాగుర్తించినట్లు ఆమె తెలిపారు.

# మూరుమూల గ్రామాల ప్రజలకు అవసరాలను తీర్చేందుకు పోలీస్ శాఖ కృషి

**ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

చర్ల, అక్టోబర్ 4, (ప్రభాతవార్త)

తెలంగాణా ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామాలైన బట్టిగూడెం బత్తినపల్లి రామచంద్రాపురం గ్రామాలను ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ శనివారం సందర్శించారు. దిళిశినీ 141ద్ధీ కంపెనీ కమాండర్ సెబాస్టియన్ సీఐ రాజువర్మ పోలీస్ అధికారులు మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లోని 120 కుటుంబాల స్థితిగతులను అడిగితెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు నెస్లీ కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందజేసారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్ యంగా పనిచేస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవరూ సహకరించవద్దని కోరారు. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్లీ కంపెనీ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.